

రక్షణతో పాటు ఉత్పత్తి లక్ష్యం - ఎన్.బలరామ్ 2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 07- 11- 2025 | సంపుటి : 17 | సంచిక : 67 | పేజీలు : 13 | వెల : 5/-



# వందేమాతరం వయసు 150 ఏళ్లు

- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలు ప్రారంభించనున్న ప్రధాని

2 లో..



# జూబ్లీవార్‌లో కేసుల సవాల్!







- కేసులు ఎవరిపై? అరెస్టులు చేసేదెవరు?
- తారస్థాయికి చేరుకున్న మూడు పార్టీల మధ్య పరస్పర విమర్శలు
- ఉప ఎన్నికల ప్రచారంలో కేసులపై ఒకరిపై ఒకరి మాటల హీట్!
- రాజకీయ అవసరాల మేరకే కేసుల ప్రహసనం!
- అనేక కేసులమీద కేసులు ఎన్నో? అరెస్టులు మాత్రం సున్నా!
- రాజధానిలో రాజకీయ చదరంగం





**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :** కేసుల ప్రహసనం జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజక వర్గం ఉప ఎన్నికలో ప్రచారంలో రోజురోజుకు హీట్‌ను పెంచుతున్నది. బీఆర్ఎస్ హయాంలో అవకతవకలపై కేసులలో అరెస్టులు ఎవరు చేయాలన్న విషయంలో అధికార,విపక్ష పార్టీలు సవాళ్లు విసురుకోవడం విశేషం.

**తారస్థాయికి పార్టీల మధ్య పరస్పర విమర్శలు**

తారస్థాయికి చేరుకున్నట్లుగానే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ మధ్య పరస్పర విమర్శలు దూషణల పర్వం కూడా అదే స్థాయికి చేరుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థి లెంకల దీపక్ రెడ్డి మధ్య పైకి ముక్కోణపు పోటీ నెలకొన్నట్లుగా కనిపిస్తున్నా ప్రధానంగా కాంగ్రెస్, బీఆరెస్ మధ్యే పోటీ ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, బీజేపీ నుంచి కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఎవరూ కూడా తగ్గేదే లేదన్నట్లుగా ప్రత్యర్థులపై విమర్శలు సంధిస్తున్నారు. పరిపాలన సంబంధిత విజయాలు, వైఫల్యాల చుట్టు సాగిన విమర్శలపర్వం కాస్తా ఇప్పుడు స్కామ్‌లు, కేసులు, అరెస్టులపై పరస్పర సవాళ్లతో ప్రచారం ఒక్కసారిగా వేడెక్కింది.

**ప్రచారంలో మాటల హీట్!**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెడుతూ హైడ్రాను ముందుకు తెచ్చి విమర్శలు చేయడం సహజంగానే సీఎం రేవంత్ రెడ్డిలో అసహనాన్ని రేపింది. దీంతో బీఆర్ఎస్ పదేళ్ల పాలన వైఫల్యాలను, స్కామ్‌లను, కేసులను గుర్తుకు తెస్తూ రేవంత్ రెడ్డి ప్రతిదాడికి దిగారు. పనిలో పనిగా బీజేపీని కూడా అరుసు కుంటున్నారు కాళేశ్వరం కేసును సీబీఐకి ఇస్తే.. 48 గంటల్లో కేసీఆర్‌ను అరెస్టు చేస్తామని కిషన్ రెడ్డి చెప్పిన మాటను గుర్తు చేస్తున్న రేవంత్‌రెడ్డి తాము ఆ కేసును సీబీఐకి ఇచ్చి

మిగతా 2వ పేజీలో..

# ప్రొఫెసర్ల పోస్టులు ఊస్ట్!

- తెలంగాణ వర్సిటీకి రాష్ట్ర హైకోర్టు షాక్
- 2012నాటి నియామకాలు చెల్లవంటూ తీర్పు
- ఉద్యోగాలు కోల్పోనున్న 45మంది ప్రొఫెసర్లు
- కొత్త నోటిఫికేషన్‌కు అవకాశమిచ్చిన ఉన్నత న్యాయస్థానం





**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికే షన్‌పై తెలంగాణ హైకోర్టు విచా రణ జరిపి.. ఈ తీర్పు ను వెలు వరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకోవచ్చంటూ తెలంగాణ వర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91

మిగతా 2వ పేజీలో..

## ఎవరి అనుమతితో అరెస్టు చేశారు?



- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్
- ఎమ్మెల్యే అరెస్టుకు గవర్నర్ అనుమతి కావాలని ఎక్కడుంది?
- 50 సార్లు ఢిల్లీ వెళ్లి వచ్చిన నువ్వు ఒక్కసారైనా కలిశావా?
- అజారుద్దీన్‌కు ఏ కోటాలో మంత్రి పదవి ఇచ్చారు?

2 లో..



## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి

2 లో..



## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- మీట్‌ద ప్రెస్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2 లో..



## మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఈడీ సోదాలు

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసు
- 11.12 కోట్ల ఆస్తులు అటాచ్

2 లో..

# మూడు రోజులు ఓటరు చేయి వదలొద్దు!



- గెలుపే లక్ష్యంగా సాగాలి
- ఏమరుపాటు పనికి రాదు
- ప్రతి ఓటరును కలవాలి
- బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31,ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి..ఇంటింటికి తిరిగి ప్రచారంచేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు

మిగతా 2వ పేజీలో..

# ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ యాదికి వచ్చాడా

- రేవంత్ ఎన్టీఆర్ విగ్రహ ప్రకటనపై మండిపడ్డ బిఆర్ఎస్
- గోపీనాథ్ అసలు సిసలు ఎన్టీఆర్ అభిమాని అన్న పువ్వాడ, నామా



**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతోనే ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేస్తున్నాడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావుతో కలిసి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ పట్ల మాగంటి గోపినాథ్ ఎంత విశ్వాసంగా ఉన్నారో.. కేసీఆర్ పట్ల అంత కంటే ఎక్కువగా ఉన్నారు. తనను పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారని అయినా చివరివరకు కేసీఆర్ తోనే ఉంటానని వారికి చెప్పానని గోపినాథ్ అన్నారు. గోపినాథ్ చనిపోయినపుడు కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుడు కోల్పోతే ఎంత భాధపడుతారో అంత భాధ పడ్డారు. మాగంటి సునీత కన్నీళ్లను కూడా మంత్రులు వెటకారం చేసేలా మాట్లాడడాన్ని ప్రపంచం అంతా చూసింది. ఒక ఆడబిడ్డపై అంత నీచంగా మాట్లాడడం తగదు అని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. అన్ని వర్గాలకు గుర్తింపు ఇచ్చినట్లే కమ్మ సామాజికవర్గానికి కూడా కేసీఆర్ మంచి గుర్తింపు ఇచ్చారు. రాజకీయంగా, అన్ని రంగాల్లోనూ అవకాశాలు చాలా ఇచ్చి ప్రోత్సహించారు. సినీ నటుడు కృష్ణ చనిపోతే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని చెప్పిన మహనీయుడు కేసీఆర్. ఇవాళ ఎన్నిక వచ్చిందని ఎన్టీఆర్ విగ్రహం పేరిట సీఎం రేవంత్ హడావుడి చేస్తున్నారు అని మాజీ మంత్రి పువ్వాడ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఎన్టీఆర్ పేరు రేవంత్ రెడ్డి వాడుకుంటున్నాడు. తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు, ఎందుకు ఎన్టీఆర్ విగ్రహం గుర్తుకురాలేదని నిలదీశారు. ఎన్టీఆర్ అభిమాని మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన ఎన్నికలో సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. మూడుసార్లు గోపీని ఆదరించి నట్లే సునీతను ఆదరించాలి. 1983 నుంచి చివరి వరకు ఎన్టీఆర్ వెంట ఉన్న నేత మాగంటి గోపీనాథ్. పదేళ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదారాబాద్‌లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగింది. అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు.

# రక్షణతో పాటు ఉత్పత్తి లక్ష్యం - ఎన్.బలరామ్

**నీలగిరి వార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :**

భారీ వర్షాల కారణంగా ఆర్థిక సంవత్సరంలో వెనుకంజలో ఉన్నామని వానకాలం ముగిసిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ అన్ని ఏరియాల అధికారులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా గురువారం సి అండ్ ఎండీ ఎన్. బలరామ్ సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల అధికారులతో పాటు అన్ని ఏరియాల అధికారులతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతు నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని అన్నారు. రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని అన్నారు. రక్షణతో కూడిన



ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ఏరియాల అధికారులు భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీ.కే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి నెల కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. ఈ ఏడాది నాలుగు కొత్త గనులు ప్రారంభించుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల అధికారులతో ఇప్పటివరకు సమీక్ష నిర్వహించిన ఛైర్మన్ మరో సమీక్షలో ప్రత్యక్షంగా అన్ని ఏరియాల అధికారులను సమావేశానికి హాజరై సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎం.ల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# వందేమాతరం వయసు 150 ఏళ్లు!

- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలు ప్రారంభించనున్న ప్రధాని

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రి త్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వ హించ నుంది. భారతదేశ స్వాతం త్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్ప టికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడ వునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడు కలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్స రాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సం దర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- మీట్‌ద ప్రెస్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త:**

గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లా డారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణ యానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఈడీ సోదాలు

**ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో 11.12 కోట్ల ఆస్తులు అటాచ్**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

టీమ్ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1ఎక్స్‌బెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ.11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్థులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్ మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్టు సమాచారం. వీరిరువురూ 1ఎక్స్‌బెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/ పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి , బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది.

# జూబ్లీవార్‌లో కేసుల సవాల్!

మొదటిపేజీ తరువాయి..

రెండు నెలలైనా ఎందుకు సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటి కాకపోతే జూబ్లీహిల్స్ పోలింగ్ తేదీలోగా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు విచారణ జరిపించాలని, కేసీఆర్, హరీశ్‌రావులను అరెస్టు చేయాలని రేవంత్ సవాల్ విసిరారు. అలాగే ఫార్ములా ఈ కారు రేసులో రూ.50కోట్లు ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో ఆ కంపెనీ నుంచి వసూలు చేశారని ఏసీబీ ఆధారాలతో సహా కేసు కట్టి కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి కోరితే రెండు నెలల నుంచి అనుమతి ఎందుకు పెండింగ్‌లో ఉందో బీజేపీ చెప్పాలని సవాల్ చేశారు. ఇందులో మీ గూడుపుఠాణి ఏముందని నిలదీశారు. కాళేశ్వరం బీఆర్ఎస్ ఏటీఎం అన్న ప్రధాని మోదీ ఎందుకు సీబీఐ విచారణకు పూనుకోవడం లేదంటూ ప్రశ్నించారు. బీజేపీలో త్వరలో బీఆర్ఎస్ విలీనం కాబోతున్నందునే వారి కేసులను తొక్కిపెడుతున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ ఆత్మహత్య చేసుకుని బీఆర్ఎస్‌ను గెలిపించే ప్రయత్నం చేస్తున్నదని రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. అయితే రేవంత్ రెడ్డి విమర్శలకు కిషన్ రెడ్డి కూడా అంతే స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని, వారి మధ్యనే పొత్తుల నేపథ్యం ఉంది తప్ప.. తమ పార్టీతో బీఆర్ఎస్‌కు ఏనాడు బంధం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబం దోచుకున్న లక్ష కోట్లను కక్కిస్తామన్న రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో ఎంత కక్కించారో చెప్పకుండా అరెస్టులు చేయకుండా బీజేపీ అరెస్టు చేయడం లేదంటూ తమపై నిందలు వేయడం ఎందుకని ప్రశ్నించారు.

**రాజకీయ అవసరాల మేరకే కేసుల ప్రహసనం!**

కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయగా ఫార్మాలా ఈ కేసులో సైతం ఈడీ కేసు నమోదు చేసింది. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు సైతం కేంద్ర పరిధిలోని అంశాలతోనే ముడిపడి ఉంది. ఇటీవల ఈ కేసులో సుప్రీంకోర్టులో సైతం బీజేపీ ఇంప్లీడ్ కావడం గమనార్హం. బీజేపీని ఇరకాటంలో పెట్టేందుకు కేసీఆర్ నడిపించిన మొయినాబాద్ ఫామ్ హౌజ్ ఎపిసోడ్ కేసు కూడా ఇందులో భాగంగానే చూడవచ్చు. అటు సబ్సిడీ గొర్రెల స్కామ్ లోనూ కేంద్ర ప్రభుత్వ నిధుల వాటా ఉండటం అందులోనూ ఈడీ కేసు నమోదు చేయడం జరిగింది. ప్రధానంగా ఈ నాలుగు కేసుల్లో కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణకు అవకాశం ఉన్నా ఎందుకు బీజేపీ చోద్యం చూస్తుందన్న ప్రశ్న జనంలోనూ తలెత్తుతున్నది. ఇదే సమయంలో హెచ్‌సీఏ అక్రమాల కేసులో ఈడీ దర్యాప్తు కొనసాగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో పత్రికా ప్రకటనలకు నిధుల దుర్వినియోగంపై విచారణకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కూడా ప్రస్తుత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు లేఖ రాసింది. ఇక్కడ మరో ముఖ్యమైన కేసు ఢిల్లీ లిక్కర్ స్కామ్. గతంలో కవితను అరెస్టు చేసి జైలు పాలు చేసిన కేంద్ర సర్కార్ ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు అంశం ఊసు కూడా ఎత్తకపోవడం గమనార్హం.

**అనేక కేసులమీద కేసులు ఎన్నో?అరెస్టులు మాత్రం సున్నా!**

ఇకపోతే విద్యుత్తు కొనుగోళ్లు, థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణాల్లో అక్రమాలు, టూరిజం స్కామ్, సీఎంఆర్ఎఫ్ స్కామ్, ధరణి స్కామ్, దళిత బంధు స్కామ్ , చేప పిల్లల పంపిణీ స్కామ్, అంగన్‌వాడీ పోషకాహార స్కామ్, అవుటర్ రింగ్ రోడ్డు నిర్వహణ లీజు వ్యవహారం వంటివి వాటిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణలు సైతం పెండింగులోనే ఉన్నాయి. వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమాధానం చెప్పుకోవాల్సిన సంగతి మరువరాదు. బీజేపీని ప్రశ్నించే ముందు తన పరిధిలోని కేసుల సంగతేమిటన్న ప్రశ్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుకాక తప్పదు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వంగాని, కేంద్ర ప్రభుత్వంగాని ఆయా కేసుల్లో ఒక్క బీఆర్ఎస్ నేతను అరెస్టు చేయకపోవడం చూస్తే అసలు ఈ కేసుల్లో బలం ఎంత అన్న సందేహాలు సామాన్యుల్లో రేకెత్తితే ఆశ్చర్యం లేదనవచ్చు. రాజ్యాంగ వ్యవస్థలలోని రక్షణలతో జైళ్లలో ఉండాల్సిన నాయకులు నేడు నీతి వచనాలు చెబుతూ దొంగే దొంగా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అనుకుంటే అందుకు బాధ్యులు కేంద్ర రాష్ట్రాల్లోని పాలకులే అవుతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రొఫెసర్ల పోస్టులు ఊస్ట్!

మొదటిపేజీ తరువాయి..

పోస్టులకు తెలంగాణ యూని వర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో దాఖ లైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

**పాట్నా - నీలగిరివార్త :**

దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు ఈ రోజు తొలి దశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరు గుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదా పు ప్రశాంతం గానే జరిగింది. లఖిస రాయ్ నియోజక వర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెల కొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిస రాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహ నంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైర ల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# ఎవరి అనుమతితో అరెస్టు చేశారు?

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్
- ఎమ్మెల్యే అరెస్టుకు గవర్నర్ అనుమతి కావాలని ఎక్కడుంది?
- 50 సార్లు ఢిల్లీ వెళ్లి వచ్చిన నువ్వు ఒక్కసారైనా కలిశావా?
- అజారుద్దీన్‌కు ఏ కోటాలో మంత్రి పదవి ఇచ్చారు?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**



కేసీఆర్ కుటుంబం అవినీతిపై ఆధారాలు ఉన్నాక గవర్నర్ అనుమతి పంచాయితీ ఎందుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎమ్మెల్యే అరెస్టుకు గవర్నర్ అనుమతి కావాలని ఎక్కడుంది? ఈ దేశం, రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే అరెస్టు కాలేదా? గత బీఆర్ఎస్ పాలనలో మిమ్మల్ని రెండు సార్లు అరెస్టు చేశారు. నాడు కేసీఆర్ ఎవరి అనుమతి తీసుకుని అరెస్టు చేశారని సీఎంను ప్రశ్నించారు. కేటీఆర్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి తీరు ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉందని విమర్శించారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్?లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ అరెస్టు చేసేందుకు గవర్నర్ అనుమతి కోరి 2 నెలలైనా స్పందన లేదని నిన్న జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను అరెస్టు చేయవద్దని ఏఐసీసీ పెద్దలు చేసిన సూచన మేరకే వారిని అరెస్టు చేయకుండా అబద్ధాలతో టైమ్ పాస్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్ ముందు రిమాండ్ చేయాలని ఆ తర్వాత కోర్టులో చూసుకుంటాయన్నారు.

**50 సార్లు ఢిల్లీ వెళ్లిన నువ్వు ఒక్కసారైనా కలిశావా?**

కేసీఆర్ కుటుంబం అవినీతిని కక్కిస్తామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన 23 నెలల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీని ప్రశ్నిస్తున్నారని రఘునందన్ రావు నిలదీశారు. ఎన్డీఎస్ఏ, పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హడావుడిగా అసెంబ్లీలో పెట్టి ఈ కేసును సీబీఐకి పంపితే దీనిపై కేసీఆర్, హరీశ్ రావు, మాజీ సీఎస్ ఎస్.కే జోష్, స్మితా సబర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారని దాంతో వీరందరిపై సీబీఐ విచారణ ఆపాలని హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. మరో రెండు వారాల్లో ఏజీతో కౌంటర్ వేయాలని చెబితే ఇప్పటి వరకు కౌంటర్ వేయించలేదన్నారు. ఏసీబీ కేసులో అరెస్టు చేయించడం చేతకావడం లేదన్నారు. అరెస్టులు చేస్తే ప్రజలు బీఆర్ఎస్?పై సింపతి చూపుతారేమోనన్న భయంతో అరెస్టు చేయకుండా బీజేపీని ఎందుకు విమర్శిస్తున్నారా, అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 సార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చిన రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబం అవినీతిపై ప్రధానికో, కేంద్ర హోంశాఖ మంత్రికో ఫిర్యాదు చేశారా అని మండిపడ్డారు.

**అజారుద్దీన్‌కు ఏ కోటాలో మంత్రి పదవి?**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేవంత్ రెడ్డి మెడమీద కత్తిలా వేలాడుతోందని అందుకే ఆ భయంతోనే ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం వంగి వంగి దండాలు పెడుతోందని, జై పాలస్తీనా అన్నవారిని తమ వెంట తిప్పుకుంటోందన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్ నాటకాలు ఆడుతోందన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి బీసీ కోటాలో ఇచ్చారా లేక మైనార్టీ కోటాలో ఇచ్చారా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. అజారుద్దీన్?కు హడావుడిగా మంత్రి పదవి ఇప్పించుకున్న రేవంత్ రెడ్డికి నిజంగా బీసీకి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ఉంటే మిగతా ఇద్దరు బీసీలకు మంత్రులుగా అవకాశం ఇవ్వాల్సి ఉండేనన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వీణా వాణీల బంధం అన్నారు. నోరులేని కిషన్ రెడ్డిపై రోజు తిట్టడం రేవంత్ రెడ్డి స్థాయికి తగదన్నారు.బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకోమన్నారు.

# మూడు రోజులు ఓటరు చేయి వదలొద్దు!

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అం దరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండా లని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మం త్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవా లని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసు కోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
07.11.2025

# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

- సంగారెడ్డిలో సామూహిక గీతాలాపనకు ఏర్పాట్లు

**సంగారెడ్డి, నవంబర్ 6**

**(నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**



మహాకవి బంకిమ్‌చంద్ర ఛటర్జీ రచించిన దేశ భక్తి గీతం వందేమాతరం కు 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు నవంబర్ 7న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఎయిడెడ్ సంస్థలు ఒకేసారి వందేమాతరం గేయాన్ని ఆలపించాలని ఆదేశించారు. దేశభక్తి స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా రగిలించేందుకు, గీతానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆమె వివరించారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం సంబంధిత ఫోటోలు, వివరాలు అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# సిక్కుల కమ్యూనిటీ హాల్, కమాన్ నిర్మాణానికి జగ్గారెడ్డి హామీ

**సంగారెడ్డి, నవంబర్ 6**

**(నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**



గురు నానక్ 556వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గురుద్వారాను ఎమ్మెల్యే జగ్గారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గురుద్వార ప్రాంగణంలో సిక్కు భక్తులతో కలసి భజనల్లో పాల్గొంటూ డోలక్ వాయించి భక్తి క్షణాలను పంచుకున్నారు. సిక్కు సంఘ ప్రతినిధులు గురుద్వారాకు వెళ్లే మార్గంలో కమాన్ నిర్మాణం చేయాలని, అలాగే సిఖ్‌ల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డిని కోరారు. దీనికి స్పందించిన ఆయన, "కమాన్ డిజైన్ రెడీ చేసుకోండి%ొ% నేను కట్టిస్తాను" అని హామీ ఇచ్చారు. సంఘం అవసరాలకు అనుగుణంగా ఏవైనా అభివృద్ధి పనుల వివరాలు అందిస్తే వాటన్నింటినీ పూర్తి స్థాయిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని జగ్గారెడ్డి తెలిపారు. గురు నానక్ జయంతి సందర్భంగా సిక్కు భక్తులతో కలిసి గడిపిన ఈ సందర్శనలో ఆధ్యాత్మికత, సౌహార్దం వెల్లివిరిసింది.



# తన్నీరు సత్యనారాయణ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, నవంబర్ 6 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

హైదరాబాద్‌లోని నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయనకు హృదయపూర్వక నివాళులర్పించారు. దివంగతుడు ప్రజలకు ఆదర్శంగా నిలిచారని, ఆయన సేవలను స్మరించుకుంటూ చింత ప్రభాకర్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హరీష్‌రావు కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.



# సదర్ ఉత్సవాల్లో దున్నరాజులపై సందడి చేసిన చింత సాయినాథ్

**సంగారెడ్డి, నవంబర్ 6 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

సంగారెడ్డి పట్టణంలో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణం ఉత్సాహభరిత వాతావరణంలో నిండిపోయింది. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుమారుడు చింత సాయినాథ్ సదర్ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.దున్నరాజులపై ఊరేగుతూ ప్రజలను ఉత్సాహపరిచిన సాయినాథ్, సదర్ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దున్నరాజుల విన్యాసాలు, సంగీతం, నృత్యాలతో వేడుకలు మరింత ఆహ్లాదకరంగా మారాయి.ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ, సదర్ ఉత్సవం కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ. ఈ సంబరాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది" అని తెలిపారు. కార్యక్రమంలో సదర్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రవణ్ రెడ్డి, మోహన్ సింగ్, సోము, శ్రీహరి, హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజల హర్షధ్వానాల మధ్య సదర్ ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి.



# ఉద్యోగులపైదాడులను ఖండిస్తున్నాం




టీఎన్జీవోజిల్లా అధ్యక్షుడు దారంశ్రీనివాస్ రెడ్డి ఆరోపణ..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదన, పెన్షన్ సమస్య, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై విశదంగా చర్చించబడింది. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 1-9-2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ పెన్షన్ అందకపోవడం తీవ్రమైన అన్యాయమని అదే సమయంలో 1-9-2004 తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రం పెన్షన్ పొందుతున్నారంటే ఇది ప్రభుత్వ వ్యవస్థలో ఇద్దరి మధ్య తారతమ్యాలు సూచిస్తుందని ఉద్యోగుల్లో అసహనాన్ని కూడా పెంచుతుందని అభిప్రాయపడ్డారు . పెన్షన్ అనేది బిక్ష కాదు అని అది ప్రభుత్వానికి ప్రజలకు 30%-%35 సంవత్సరాల పాటు సేవ చేసిన ఉద్యోగికి ఇవ్వాల్సిన సాంఘిక భద్రతా హక్కు అని ఆయన పేర్కొన్నారు. భారత సుప్రీం కోర్టు కూడా ఈ అంశంపై స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్, ఇన్సూరెన్స్, లీవ్ సాలరీ, మెడికల్ బిల్లులు వంటి చెల్లింపులు నెలల తరబడి వాయిదా పడుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ 30 నుండి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులుతమ కుమార్తెల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనలో ఉన్నారని అన్నారు.ఇది కేవలం ఉద్యోగుల బాధ మాత్రమే కాకుండా ప్రభుత్వ సేవలోకి రావాలనుకునే ప్రతి నిరుద్యోగి కుటుంబ ఆందోళన కూడా అని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, అవమానకర వ్యాఖ్యల పట్ల తీవ్రంగా స్పందిస్తూ దారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులపై దాడి అంటే ప్రభుత్వ వ్యవస్థపైనే దాడి చేసినట్టేనని వ్యాఖ్యానించారు. అలాంటి చర్యలకు పాల్పడేవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏసీబీ అధికారులు చిరు ఉద్యోగుల పై దాడులు చేసే ముందు, వీరిపై జిల్లా అధికారుల ఒత్తిడి ఉందా, నిర్ణయాధికార పరిమితులు ఏమైనా అతిక్రమించబడుతున్నాయా అన్న విషయాలను సవివరంగా పరిశీలించే విధంగా చూడాలని కోరారు ఒక్క నిర్దోషి కూడా శిక్షార్హుడిగా మారకుండా చూడవలసిన బాధ్యత న్యాయపరమైన విచారణ ద్వారా తీసుకోవాలని సూచించారు. 317 జీవో, జోన్ల విభజన, జిల్లాల పునర్విభజన వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ క్యాడర్ స్ట్రెంత్ పెంచకుండానే జిల్లాల విభజన జరపడం వల్ల పదోన్నతులు నిలిచిపోయాయని, హెచ్‌ఆర్‌ఏ తగ్గిందని, కుటుంబాలు విడిపోయాయని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణరావు, జిల్లా కార్యవర్గ సమావేశ తీర్మాన ప్రతులను చదివి వినిపించారు. సమావేశానికి సంఘ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి ,జిల్లా ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రావు ,సర్దార్ హర్మేందర్ సింగ్ ,హరికృష్ణ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్ కార్యదర్శి ,వెలిచాల సుమంత్రావు పోలు కిషన్, నాగరాజు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాసరెడ్డి చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ కార్యదర్శి గిరిధర్ రావు, హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్,ఇరుమల్ల శారద ,రమేష్ గౌడ్, సునీత, శంకర్ యాదవ్ ,ప్రసాద్ రెడ్డి ,అనిల్ కుమార్ మమ్మీత్ సింగ్ ,ఎవి .రాజేశ్వరరావు జలాలుద్దీన్ అక్బర్, గోవింద ప్రతి, శ్రీనివాస్ భీమ్ రావు, బల్బీర్ సింగ్, మల్క రాజేశ్వరరావు ,పవన్ కుమార్, నగేష్ గౌడ్ ,వెలిచాల శ్రీనివాసరావు, సరిత ,విజయలక్ష్మి రాధాకృష్ణారెడ్డి, కొండయ్య ,రాజమల్లయ్య ,హరిప్రియ సుస్మిత ,లవ కుమార్ ,సుధాకర్ రెడ్డి లత, కరుణాకర్ అస్గర్ అలి ,కమలాకర్ శంషుద్దీన్ ,శ్రీనివాస్ ,నరసయ్య కోట రామస్వామి, రాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను

రుణాలను చెల్లించమని నోటీసులు ఇవ్వడం అన్యాయం.రైతుల పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలి. ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అధిక వర్షాలు, మోంథా తుఫాన్, యూరియా కొరతలతో పంటలు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతులకు పంట రుణాలు చెల్లించాలని సొసైటీలు, బ్యాంకులు నోటీసులు ఇవ్వడం దారుణమని తక్షణమే అట్టి నోటీసులను ఉపసంహరించుకొని పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ఈరోజు నర్సంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతుల వ్యవసాయం అధిక వర్షాలు యూరియా కొరతతో అస్తవ్యస్తంగా మారిందని, పంటల దిగుబడి తగ్గిందని ఈ క్రమంలో అరాకొరనైనా పంటలు చేతికి వచ్చే దశలో మోంథా తుఫాన్ తో ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారిందని, జిల్లాలో సుమారు లక్షా 50 వేల ఎకరాలలో పత్తి మొక్కజొన్న వరి తదితర పంటలు చేతికి వచ్చే దశలో కోల్పోయారని దాంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అయినా ఇంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తక్షణమే ఆదుకునే చర్యలు చేపట్టక పోవడం విడ్డూరంగా ఉందని పైగా రైతులు తీసుకున్న పంట రుణాలను చెల్లించమని ప్రాథమిక సహకార సంఘాలు బ్యాంకులు నోటీసులు ఇస్తూ రైతులపై ఒత్తిడి తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించిన అన్నదాతలకు ప్రకృతి, ప్రభుత్వాలు సహకరించని పరిస్థితుల్లో ఆత్మహత్యలే శరణ్యంగా భావించే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగం మనో ధైర్యంతో వ్యవసాయాన్ని రక్షించుకునే విధంగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే విధంగా సత్వర చర్యలు చేపట్టాలని పంట రుణాలు చెల్లించాలని ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని, పంట రుణాలను రీ షెడ్యూల్ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మోంథా తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయిన వరంగల్ జిల్లా ప్రజలను ఆదుకునేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని జిల్లా మంత్రి సురేఖ నర్సంపేట వర్ధన్నపేట పరకాల ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించి జిల్లా ప్రజల అభివృద్ధిపై వారికున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు జన్ను రమేష్ ముద్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

- పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించాలని కోరుతూ..
- ఫీజు బకాయిలు వచ్చేవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం
- రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు టిఎన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు, స్కాలర్షిప్లను విడుదల చేయక పోవడంతో ఒకవైపు విద్యార్థులు మరొకవైపు యాజమాన్యాలు,అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ ఫీజుబకాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఫీజు పోరు యాత్రలో స్వయంగా పాల్గొని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ వ్యతిరేక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని,వెంటనే ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకుని పూర్తి ఫీజు బకాయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కళాశాలల నుండి పొందలేక పోతున్నారని యాజమాన్యాలు బకాయిలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్లను ఇస్తామని అంటున్నాయని దీనివలన ఉన్నత ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని వారికి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందుల్లోకి వెళ్లిపోవడం జరిగిందని ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బకాయిల విడుదల కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రకటించి కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. విజిలెన్స్ దాడుల పేరుతో కళాశాలలను బెదిరించడం సరికాదని ఫీజుబకాయలను పూర్తిగా చెల్లించిన తర్వాత ఎలాంటి దాడులు చేసిన విద్యార్థి సంఘం స్వాగతిస్తామని అన్నారు. ఫీజుల బకాయిలు అడిగినప్పుడు మాత్రమే విజిలెన్స్ దాడులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చాయా మరి రెండు సంవత్సరాల నుండి ఎందుకు దాడులు చేయలేదని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల ద్వంద వైఖరిని మానుకోవాలని లేకపోతే టిఆర్ఎస్ కి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ పడుతుందని విషయాన్ని గుర్తుతెరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతె రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు చౌట గణేష్,తోట మనోహర్ పటేల్, జహీరాబాద్ పార్లమెంట్ బాధ్యులు అంజల్ రెడ్డి, సతీష్, రాజు, నవీన్, సందీప్, రమేష్, నందకిషోర్ లు పాల్గొనడం జరిగింది.



# సిసిఐ కొనుగోలు విధానాలను సడలించాలి

**తడిచిన మక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.**
**తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ డిమాండ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రైతులు ఆరుగాలం కష్టపడి వాననక ఎండనక పండించిన పంట ప్రభుత్వ ధరకు అమ్ముకోవడానికి వరంగల్ ఏనుమాముల మార్కెట్కు తీసుకొస్తే నానా రకాలుగా ఇబ్బందులు పేడుతున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. గురువారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ మార్కెట్ కు వచ్చిన సందర్భంగా రైతులు పంట అమ్మకం విషయంలో పడుతున్న ఇబ్బందులు, మార్కెట్లో తీసుకొచ్చిన భద్రత అనేకమైన మార్కెట్ సమస్యల గురించి మెమోరండాన్ని అందించడం జరిగింది. సంఘ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్లో పత్తి ధరలు అడిగి తెలుసుకోవడం కాంటాలను చెక్ చేయడం జరిగింది.ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఈరోజు వరకు పాలకవర్గం లేకపోవడం ఇంచార్జీ కార్యదర్శిలతో మార్కెట్ను నడిపించడం చూస్తే రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రకంగా వ్యవహరిస్తున్నాయో దీన్ని పట్టి చూస్తేనే అర్థమవుతుందికాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ రైతుల నుండి పత్తిని నేరుగా మద్దతు ధర ఎం ఎస్ పి కి కొనుగోలు చేయడం, రైతులు పత్తి పంటకి అమ్ముకొనుటకు ఇబ్బందులు పడుతున్నారు కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మద్దతు ధర కింటాకు 8110 పత్తిని కొనుగోలు చేయుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుందో రాదో అని బిక్కుబిక్కుమంటూ చూస్తూ ఉంటారు ఈ సంవత్సరం రైతులకు పంట చేతికి రావడమే కష్టంగా ఉంది కొద్ది గొప్ప చేతికొచ్చిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పంటను అమ్ముకోవాలని ఆలోచనలో రైతులు ఉన్నారు ఇందులో భాగంగానే సిసిఐ కి అమ్ముకోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు పెడుతున్న ధర కంటే సీసీఐ పెడుతున్న ధర ఎక్కువగా ఉండడం మూలంగా పండించిన కొద్ది గొప్ప పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోవడానికి మార్కెట్ కు పంటను తీసుకొస్తే అనేకమైన నిబం ధనలు విధించడం జరుగుతుంది. దీనివలన రైతులు ఎం ఎస్ పి ధరకు పంటను అమ్ముకోకుండా ప్రైవేటు వ్యాపారస్తులకు 1000 రూపాయల నుండి 3000 రూపాయలు వరకు క్వింటాల్ తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.రైతులు నష్టపోకుండా ఉండాలంటే ఈ క్రింది డిమాండ్లను అమలు చేయాలి తేమశాతాన్ని 12 శాతం నుండి 18 శాతానికి పెంచాలి. రైతు పంట అమ్ముకునే విషయంలో స్లాట్ బుకింగ్ ను తొలగించాలి ఎలాంటి నిబంధనలు లేకుండా పంట నమ్ముకునే విధంగా చూడాలి. ఎకరాకు 7 కింటన్ల పత్తి మాత్రమే కొంటామనే నిబంధనలను ఎత్తివేస్తూ పాత పద్ధతినీ అమలు చేయాలి. రైతులు పంట అమ్మిన 24 గంటల్లో రైతు అకౌంట్లో రూపాయలను జమ చేయాలి. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో రైతుల పంటలు తడవకుండా సెడ్లను నిర్మించాలి, డ్రైనేజీని ఏర్పాటు చేయాలి తడిచిన పత్తిని, మొక్కలను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలి.పైన తెలిపిన డిమాండ్లను తక్షణమే నెరవేర్చి రైతులు స్వేచ్ఛగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు అమ్ముకొనే విధంగా చూడాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కలెక్టర్ ని కోరడం జరుగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ఉపాధ్యక్షులు ఊరటి అంశాలరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బి రవీందర్ సోమిడ్డి సాంబయ్య కోశాధికారి సిర్ల రవీందర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి కఠిన కారాగార శిక్ష జరిమానా విధింపు

**- బిచ్కుంద పోలీసుల కృషితో నేరస్తుడికి శిక్ష సాక్ష్యాలతో నిరూపిత న్యాయం- చిన్నారులపై దారుణాలకు తావులేదు చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు..జిల్లా ఎస్పీ**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

2022 సెప్టెంబర్ 18న స్కూల్కు సెలవు ఉండగా బాధితురాలు ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో, అదే మండలంలోని ఫత్లాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు యగు జల్దేవార్ శ్రీనివాస్ (తండ్రి: బాలుగొండ) "ఇటు రా" అంటూ పిలిచి బాలికను అతని ఇంట్లోకి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించగా, బాలిక బయపడి గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న నానమ్మ వచ్చి తలపులు గట్టిగా కొట్టగా, నిందితుడు బాధితురాలిని బెదిరిస్తూ జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని పారిపోయాడు. తరువాత సాయంత్రం తల్లిదండ్రులు వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చినప్పుడు బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా, 2022 సెప్టెంబర్ 19న బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పరిశోధనలో భాగంగా కుటుంబ సభ్యులను, గ్రామస్తులు విచారించి జల్దేవార్ శ్రీనివాస్ ని నేరస్తునిగా గుర్తించి ఫోక్సో చట్టం కింద అరెస్ట్ చేశారు.ఈ విషయములో సాక్షులను విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నేరస్తుడిపై కోర్టులో ఫోక్సో కేసులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి సి హెచ్. వి.ఆర్.ఆర్ వర ప్రసాద్, నిందితుడిపై ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ?30,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసును సరైన పద్ధతిలో విచారించిన అప్పటి బిచ్కుంద ఎస్ హెచ్ ఓ కె. శ్రీధర్ రెడ్డి, పోలీస్ తరపున వాదనలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్ హెచ్ ఓ ఏ. మోహన్ రెడ్డి , కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎ ఎస్ ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ కె, శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



# బీసీ ల మౌన దీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలోని మహాత్మ జ్యోత్కబాపూలే,అంబెడ్కర్ విగ్రహాల వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టడం జరిగింది.బీసీలకు విద్యా, ఉద్యోగాలు,రాజకేయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,చట్టబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ ల హక్కులను నెరవేర్చాలని అన్నారు.తమిళనాడు తరహాలో 50 శాతం సీలింగ్ ఎత్తేసి బీసీలకు జనాభా దామాషా ప్రాతిపధికన రిజర్వేషన్లు కేయాయించాలన్నారు.బీసీ ఉద్యమాన్ని గల్లీ నుండి క్షేత్ర స్థాయిలో "మెమెంతో మాకంత" అనే నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా ఉద్యమాన్ని నడిపిస్తామని అన్నారు.త్వరలోనే వెయ్యి మందితో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపతున్నామని అన్నారు. త్వరలోనే గ్రామ, మండల, నియోజక వర్గాల వారీగా బీసీల చైతన్యం కోసం యాత్ర చేపడతామని అన్నారు.అన్ని సంఘాలని,అఖిలపక్ష పార్టీలని,ప్రజా సంఘాలని, విద్యార్థినుసంఘాలని కలుపుకొని నిరంతరం పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సాప శివరాములు,నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,పండ్ల రాజు,కన్నయ్య,పున్న రాజేశ్వర్,గుడుగుల శ్రీనివాస్,మల్లన్న,రాజేందర్,ఇర్ఫాన్,లలిత, మంజుల,రాజయ్య,రాజీవ్,సాయికృష్ణ,బాగయ్య, ఎల్లయ్య,అంజద్,పంపరి లక్ష్మణ్, శ్రీని వాస్, రమేష్, దయాకర్, అరుణ్, విఠల్, నర్సింహ,నర్సా గౌడ్, నారాయణ, సురేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి మున్సిపల్ చైర్మన్ ముందుచూపుతో ఎల్లారెడ్డి పట్టణంపై పచ్చల హారం

**ఫలించిన కుడుముల సత్యనారాయణ దార్శనికతతో ఎల్లారెడ్డిలో ఆహ్లాదకరమైన వాతావరణం నేటి ఎమ్మెల్యే కృషి సుందరీకరణకు ఆధునిక కొనసాగింపును అద్భుతంగా తీసుకెళ్తున్నారు.**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.

నాయకుల చిత్తశుద్ధి, ముందుచూపు ఎంతటి అద్భుతమైన మార్పును తీసుకువస్తాయో నిరూపిస్తోంది ఎల్లారెడ్డి పట్టణం. ఆనాటి మున్సిపల్ చైర్మన్ వేసిన పచ్చని పునాది, నేటి శాసనసభ్యులు నిర్మిస్తున్న ఆధునిక ఆకర్షణతో ఈ పట్టణం పర్యావరణ హితంగా, సుందరంగా విరాజిల్లుతోంది.

కుడుముల సత్యనారాయణ దార్శనికత

ఆనాటి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కేవలం మొక్కలు నాటాలని అనుకోలేదు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి, ఎల్లారెడ్డి పట్టణాన్ని సైతం రాష్ట్రంలోనే ఆకర్షణీయమైన కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు.ఆయన దార్శనికతతో, రాజమండ్రి వంటి సుదూర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా, అరుదైన, అందమైన వృక్షాల మొక్కలను తీసుకొచ్చి రోడ్డు డివైడర్లలో నాటించడం జరిగింది. ప్రస్తుతం, ఈ మొక్కలు ఏపుగా పెరిగి, పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా ఒక దట్టమైన పచ్చ తోరణంలా దర్శనమిస్తున్నాయి. ఈ అద్భుతమైన పచ్చదనం పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని, చూపరులకు కనువిందును కలిగిస్తూ, కాలుష్యాన్ని అదుపు చేయడంలో కీలకపాత్ర పోషిస్తోంది

కొనసాగిస్తున్న కృషి: ఎమ్మెల్యే మదన్ మోహన్ కలల అర్బన్ పార్కుమాజీ చైర్మన్ సత్యనారాయణ పచ్చని స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రస్తుత శాసనసభ్యులు మదన్ మోహన్ ఎల్లారెడ్డి పట్టణ సుందరీకరణలో మరో అడుగు ముందుకేశారు.

మినీ ట్యాంక్ బండ్పై పార్క్: ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో, ఎల్లారెడ్డి పెద్ద చెరువుపై సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో ఒక మినీ ట్యాంక్ బండ్ పై అద్భుతమైన పార్కును నిర్మిస్తున్నారు.



తెలంగాణ రాష్ట్రంలో పరిమితంగా ఉన్న అర్బన్ పార్కులలో ఒకటిగా ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలవనుంది.ఈ ప్రతిష్ఠాత్మక పార్కు నిర్మాణం ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. త్వరలో ఇది అందుబాటులోకి వస్తే, ఎల్లారెడ్డి పట్టణం పర్యాటక ఆకర్షణగా మారి, ప్రజలకు అద్భుతమైన ఉల్లాస కేంద్రంగా ఉపయో గపడుతుంది. సుందరీకరణలో అధికారుల సహకారంప్రస్తుత మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఎల్లారెడ్డి పట్టణం సుందరీకరణ కోసం నిరంతరం కృషి చేస్తూ, శాసనసభ్యులు మదన్ మోహన్కు ఎప్పటికప్పుడు అభివృద్ధి ప్రతిపాదనలు పంపిస్తూ, అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.ఒకరు నాటిన అరుదైన మొక్కలతో పచ్చని మార్గాన్ని సృష్టిస్తే, మరొకరు దానికి కొనసాగింపుగా ఆధునిక పార్కును నిర్మిస్తూ, ఎల్లారెడ్డి పట్టణాన్ని రెండు తరాల నాయకుల కృషికి, దార్శనికతకు ప్రతీకగా నిలబెడుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం డివిజన్ ఇంచార్జ్ రేణుక చౌదరి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా, నవీన్ యాదవ్ తో జూబ్లీహిల్స్ వెంగల్ రావు నగర్ డివిజన్ లో,కళ్యాణ్ నగర్, వికాస్ నగర్ లో విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ప్రచారంలో పాల్గొంటూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో, సత్తుపల్లి శాసనసభ్యులు, రంగమొయ్ దయానంద్, గద్వాల మాజీ జడ్పీచైర్మన్ సరిత, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని, వెంగాల్ రావు నగర్ డివిజన్ ఇంచార్జ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.తేజ టీం సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు..బీసీల పై చిన్న చూపు....

**బీసీ జేఏసీ దొగ్గలి శ్రీధర్ ఆరోపణ**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

కోర్టు చౌరస్తా లో ఉన్న రాజ్యాంగ సిద్ధాంతకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టడం జరిగింది..కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. బీసీలకు విద్య , ఉద్యోగ , రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు . అందుకోసం నవంబర్ 13వ తేదీన స్థానిక కలెక్టరేట్ ముందు ధర్మదీక్ష చేపడుతున్నామని తెలిపారు. రేపు శాతవాహన యూనివర్సిటీలో జరగబోయే గవర్నర్ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల రాజు , నారోజు రాకేష్ చారి, రంగు సంపత్ గౌడ్ , ఆది మల్లేశం , మాదాసు సంజీవ్ , వాయిల రాజ్ కుమార్ , కాసరాజు , గాజ ప్రజ్జోత్ , ఆశిష్ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్ , కాయతోజి బ్రహ్మచారి , కుసుంబ ఆదర్శ్ , నితిన్ , రాజేష్ గౌడ్ మరియు బిసి జేఏసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు..



# చందుర్తిలో వికలాంగులు వయోవృద్ధులకు పరికరాల ఎంపిక నిర్వహణ

**జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజాం చందుర్తి ఎంపిడిఓ రాధలి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని చందుర్తి రైతు వేదికలో వికలాంగులు మరియు వయోవృద్ధులకు పరికరాల ఎంపిక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రుద్రంగి మరియు చందుర్తి మండలం వికలాంగులు మరియు బయోవృద్ధులు దాదాపు ఒక 1500 మంది పాల్గొనడం జరిగింది వీరికి అవసరమైన పరికరాలు కోసం అలింకోసంస్థా నుంచి డాక్టర్స్ వీళ్ళకి ఎంపిక పక్రియను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మరియు సిడిపిఓ సౌందర్య ఏసీడీపీఓ సుచరిత ఏఎంసి చైర్మన్ తిరుపతి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం ఎంపీడీవో రాధా మరియు సుప్రవైజర్ శంకరమ్మ మమత కోఆర్డినేటర్ రోజా మరియు వివిధ గ్రామంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.





# మంత్రి మహ్మద్ అజారుద్దీన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



తెలంగాణ మంత్రి మండలిలో ఇటీవలే చోటు దక్కించుకున్న మాజీ క్రికెటర్నీ బుధవారం హైదరాబాద్లోని మైనారిటీల సంక్షేమం ప్రభుత్వ సంస్థల శాఖలకు మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ ను కేటాయించడం పట్ల శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి జిల్లా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ.

# తూ.. తూ... మంత్రం గా నిజాంపేట లో రోడ్ల నిర్మాణం..

## కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ కరువు-... నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్...

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో అధికారుల పైన ఎన్ని విమర్శలు వచ్చినా కార్పొరేషన్ లోని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు మారడం లేదు.కార్పొరేషన్ పరిధిలో రోడ్లు డ్రైనేజీలకు వ్యవస్థ గురించి ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ తూతూ మంత్రంగా పనులు చేస్తూ కాంట్రాక్టర్లకు వంత పడుతున్నారు గురువారం బండారి లేఔట్ లోని రోడ్ నెంబర్ 10 లో సిమెంట్ రోడ్డు పైన బ్యాక్ టాప్ రోడ్లు పనులు మొదలు పెట్టడం జరిగింది రోడ్డుపైన తూతూ మంత్రంగా నల్లటి డాంబర్ వేసి చేతులు దులుపుకున్న సంబంధిత కాంట్రాక్టర్ ఆ కాంట్రాక్టర్లకు పనులు అప్పగింతవరకే నా బాధ్యత అన్నట్టుగా వ్యవహారిస్తున్నారు.కానీ పనులు ఎలా చేసినా మాకు వచ్చే వాట మాకొస్తుందని అనుకుంటున్నారు. ఏమో కానీ పనుల పర్యవేక్షణ మాత్రం కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్లు బిల్లులు మంజూరు చేస్తున్న సంబంధిత అధికారులు బాగానే ఉంటున్నారు కానీ దీనివల్ల పన్నులు కడు తున్న ప్రజాధనం వృధాఅవుతున్నప్పటికీ ప్రశ్నించడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరని దీనికి బాధ్యులు పర్యవేక్షించలేని అధికారులు అయినప్పటికీ ప్రజలు కూడా పనులపై ప్రశ్నించినప్పుడే నాణ్యతతో కూడిన పనులు పూర్తయితయానికి నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.



# డెవలప్మెంట్ ఫోరం నాయకులపై కేసులు పెట్టడం హేయమైన చర్య

- కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి
- లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదు
- రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్



**తాండూరు,నవంబర్6 నీలగిరి వార్త :**

తాండూర్ డెవలప్మెంట్ ఫోరం నేతలపై పెట్టిన అక్రమ కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ డిమాండ్ చేశారు. చేవెళ్ల బస్సు యాక్సిడెంట్ లో తాండూర్ ప్రాంతం చెందినవారు మృతి చెందడం బాధాకరమన్నారు . అప్ప జంక్షన్ నుంచి వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. రోడ్డు బాగా లేకపోవడం వల్లే అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా తాండూర్ డెవలప్మెంట్ ఫోరం నేతలు ఆందోళన చేపట్టారన్నారు. ప్రభుత్వం వెంటనే రోడ్లు బాగా చేయాలి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వం పై నిరసన చేస్తే అక్రమ కేసు పెట్టడమేంటని ఆయన ప్రశ్నించారు. రోడ్డు బాగా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ అయినా ప్రభుత్వం అమాయకుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని మండిపడ్డారు. తాండూర్ విలియమూన్ చౌరస్తా వద్ద చేపట్టిన ధర్నాలో పాల్గొన్న వారిపై కేసు పెట్టడం హేయమైన చర్య అన్నారు. వెంటనే కేసు వెనక్కి తీసుకోవాలి,లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని శుభప్రద్ పటేల్ హెచ్చరించారు.

# జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం బిసి సంఘం నేతల ప్రచారం..





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వ్యూహాత్మకంగా బి సి సంఘాలు ఏకమై ఆయనకు మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ లోని నేతాజీ నగర్ లో ప్రచారం చేసారు. యువకుడు, విద్యావంతుడు. ముఖ్యంగా సుమారు ఇరవై సంవత్సరాలు గా జూబ్లీహిల్స్ ప్రాంతంలోని ప్రజలకి సుపరిచితుడు, సేవా తత్పరుడు, బి.సి బిడ్డ నవీన్ యాదవ్ గెలుపు కోసం బి సి లు అంతా ఏకమై తమ ఓటును హస్తం గుర్తుకి వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి కీ, వీధి వీధి లో ఉన్న షాపులలో ఉన్న ఓటరుల ను ప్రసన్నం చేసుకుని పాంప్లిమెంట్ లు పంచుతూ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామ చంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు యాదవ్, పాములేటి యాదవ్, గొర్రెల మేకల పెంపకం దార్ల సహకార సంఘాల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మినారాయణ యాదవ్, బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

# చింతల్ డివిజన్ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నాము మహ్మద్ రఫీ. ....

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ రూ 60 లక్షలతో వేస్తున్న మెయిన్ రోడ్డు (.సీసి)పనులను స్థానిక నాయకులతో కలిసి మహ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు పనులను ఎలాంటి నాణ్యత లోపం లేకుండా చేపట్టాలని అన్నారు అంబేద్కర్ విగ్రహం నుండి పోచమ్మ గుడి వైపు నీటి ప్రవాహం వచ్చే విదంగా లెవెల్ చూసుకోవాలి కోరారు డ్రైనేజీ మాన్ హోల్ సిమెంట్ వెళ్లకుండా జాగ్రత్తగా పని పూర్తి చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# మీర్జాగూడ బస్సు ప్రమాదం బాధితులకు మహేందర్ రెడ్డి అప్పన్న హస్తం

- ఒక్కొక్కరికి రూ.20వేల స్వంతంగా ఆర్థిక సహాయం
- ప్రభుత్వ పరంగా ఇంకా ఆదుకుంటాం : మహేందర్ రెడ్డి

**తాండూరు,నవంబర్6 నీలగిరివార్త :**

చేవెళ్ల మండలం మీర్జాగూడ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అప్పన్న హస్తం అందించారు. మీర్జాగూడ వద్ద మితిమీరిన వేగంతో తాండూరు ఆర్టీసి బస్సును కంకర ట్రిప్పర్ ఢీ కొన్న ఘటనలో 19 మంది మృతిచెందగా,మరో 21 మంది గాయాల పాలైన నేపథ్యంలో మహేందర్ రెడ్డి గురువారం తాండూరు లో పర్యటించి 13 మంది మృతుల బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ లోని సాహెల్,ఖాలీద్ లతో పాటు 02నెలల పాప కుటుంబానికి, వాల్మీకి కాలనీలో వెంకటమ్మ, విశ్వంభర (బృందావనం) కాలనీలో తబస్సుమ్, గౌతాపూర్ లోని ముస్కాన్ బేగం , పాత తాండూర్ లోని దస్తగిరి ఇళ్ళకు వెళ్ళి ప్రభుత్వం అందించిన రూ. 7 లక్షలకు అదనంగా తన స్వంత డబ్బులు ఒక్కొక్కరికి రూ. 20 వేల ఆర్థిక సహాయం చేశారు. యాలాల మండలం పేర్కంపల్లి ఎల్లయ్య గౌడ్ కుటుంబం మరింత విషాదం నింపిన ముగ్గురు కుమార్తెల విషయంలో మహేందర్ రెడ్డి తీవ్ర మనస్తాపం కు గురైయ్యారు. ఎల్లయ్య గౌడ్ కుటుంబంతో పాటు లక్ష్మీనారాయణకు గ్రామానికి చెందిన అకిలా, హాజీపూర్ కు చెందిన మృతులు బందెప్ప, లక్ష్మి దంపతుల కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. బందప్ప పిల్లలు అనాధలుగా కాకుండా తమ ట్రస్ట్ ద్వారా చదువులు ఇతర అంశాలకు ఆదుకుంటామని మహేందర్ రెడ్డి బాధాతప్త హృదయంతో హామీ ఇచ్చారు.అలాగే గాయపడిన తాండూర్ ప్రాంతానికి చెందిన ఏడుగురి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. ఇంకనూ ప్రభుత్వపరంగా మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామని మహేందర్ రెడ్డి వెల్లడించారు. బాదిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయిస్తామని తబస్సుమ్ కుటుంబికుల వద్ద వివరించారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా తాండూరు ప్రజలకు ఉంటాయన్నారు. గాయడడిన వారందరికీ చేవెళ్ల లోని తన ఆస్పత్రిలో మంచి వైద్యం అందిస్తున్న ట్లు మహేందర్ రెడ్డి వివరించారు.

**మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు:**

మహేందర్ రెడ్డి రోడ్డు ప్రమాదాలు చాలామటుకు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని మహేందర్ రెడ్డి తెలిపారు. మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గతంలో ఆలూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఇలాంటి ప్రమాదాలన్నీ డ్రైవర్ల నిర్లక్ష్యం, మితిమీరిన వేగం, విశ్రాంతి లేకుండా విధులను నిర్వహించడం, లారీల ఓవర్ లోడింగ్ తదితరులతో చోటు చేసుకుంటున్నాయని మహేందర్ రెడ్డి చెప్పారు. పోలీస్ అకాడమీ మన్నెగూడ రోడ్డు గ్రీన్ ట్రిబ్యునల్ లో ఇటీ వలె సమస్య పరిష్కారమై పనులు ప్రారంభమైన నేపథ్యంలోనే ప్రమాదం చోటు చేసుకుందని, ఇది అత్యంత బాధాకరమని మహేందర్ రెడ్డి వాపోయారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించమని అన్నారు. వికారాబాద్ – తాండూర్ రోడ్డుకు సైతం తాను మంత్రిగా ఉన్నప్పుడే నిధులు ఇచ్చి, పనులు జరిగాయని తన ఓటమి తర్వాత ఆ రోడ్డు పనులను పూర్తి చేసుకోలేక, అభివృద్ధి చేసుకోలేక పోయిందని పేర్కొన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కి వివరిస్తే చొరవతో ఈ పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో రోడ్ల విస్తరణతో పాటు రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని మహేందర్ రెడ్డి సూచించారు. ఇందుకు త్వరలో రోడ్డు భద్రత పై ప్రతి వ్యక్తికి అవగాహన కలిగేటట్లుగా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అవగాహన కార్యక్రమాలు ప్రారంభమైతాయని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం పురుషోత్తం రావు, శ్రీనివాస్,బిర్కిట్ రఘు,పరిమళ, అబ్దుల్ కవి,భగవాన్, అగ్గనూర్ సంకేత్, సిద్దు అయ్యా, ఆదమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



సొంతంగా ఆర్థిక సహాయం చేస్తున్న మహేందర్ రెడ్డి

# కాలనీల అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తా..

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి..

**కాప్రా నీలగిరి వార్త..**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీ ల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తాను అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని శిరిడి నగర్ లో 69 లక్ష రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన సి సి రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ లకు అతీతంగా నియోజకవర్గ పరిధిలో ని కాలనీల మౌళిక వసతుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ,కాలనీ ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ , సుకుమారి , పూర్ణచందర్ రావు , వైకుంఠం ,బ్రహ్మ చారి , రతి మురుగన్ , ప్రభావతి, కిశోర్ , ప్రసాద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత జగద్గిరిగుట్ట కోసం ప్రతి ఒక్కరం పాటుపడదాం

## అఖిలపక్ష నాయకుల పిలుపు.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జగద్గిరిగుట్టలో బుధవారం నాడు జరిగిన హత్య ఘటన చాలా దారుణమని సభ్య సమాజం భయభ్రాంతులకు గురైందని ఇలాంటి సంఘటనలు మరోసారి పునరువృతం కాకుండా చూడడానికి జగద్గిరిగుట్టలోని ప్రతి ఒక్కరూ పాటుపడాలని దానికి పోలీస్ అధికారులు కూడా సహకరించాలని కోరుతూ నేడు అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహం దగ్గర సంఘటనను ఖండించి జగద్గిరిగుట్ట సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు కి మెమోరండం ఇవ్వడం జరిగింది. జగద్గిరిగుట్ట అంటే మినీ తెలంగాణగా పేరుపొంది రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా వలస వచ్చే కార్మికులకు నిలయంగా ఏర్పడి అందరూ కలిసిమెలిసి జీవించే ప్రాంతమని అందరూ భావించే వారని,కానీ నేడు గంజాయి కారణంగా జగద్గిరిగుట్టలో దాడులు హత్యలు గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఏదో ఒక దగ్గర ఇటువంటి హత్యలు జరుగుతున్నాయని దీనివల్ల జగద్గిరిగుట్టకు చెడ్డ పేరు రావడమే కాకుండా ఇక్కడికి కొత్తవాళ్లు రావడానికి ఇబ్బంది పడితే రాబోయే రోజుల్లో జగద్గిరిగుట్ట ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని కావున ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా జగద్గిరిగుట్ట వాసులందరూ రాజకీయాలకతీతంగా కలిసివచ్చి అన్ని బస్తీలలో బస్తీ పెద్దలు మరియు యువకులు కలిసి గంజాయి నిరోధక కమిటీలు ఏర్పాటు చేసి గంజాయి బస్తీలలోకి రాకుండా చేయగలిగితే ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగవ ని మంచి శాంతియుత వాతావరణం ఏర్పడి ప్రజలు సంతోషంగా కలిసిమెలిసి జీవించే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరం మన బాధ్యతగా ఈ పోరాటంలో కలిసి రావాల్సిందిగా కోరారు. అనంతరం జగదీర్ గుట్ట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు గారికి వినతి పత్రం సమర్పించి బస్తీలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో గస్తీని మరింత తీవ్రతరం చేయాలని గంజాయి లభించిన వారిని మరియు అమ్మిన వారిని ఈ ప్రాంతంలో ఉండకుండా బహిష్కరించాలని కోరారు. దానికి బస్తివాసులందరూ మీ తోడుంటారని జగద్గిరిగుట్టను గంజాయి లేని ప్రాంతంగా నిర్మించడంలో పోలీసులే బాధ్యత వహించి పౌర సమాజాన్ని కదిలించాలని కోరారు. జగద్గిరిగుట్టలో గంజాయిని లేకుండా చేయడానికి ఈ నెల 11 నాడు అన్ని బస్తీ కమిటీలతోటి సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్, టిఆర్ఎస్, ఏ ఐ టి యు సి, జనసేన, ఎం ఆర్ పి ఎస్, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, కాంగ్రెస్ నాయకులు సాయి పంతుల, టిఆర్ఎస్ నాయకులు సాజిద్, జనసేన నాయకులు సతీష్, మహాజన జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట్, సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సదానంద్, కే వెంకటేష్, ప్రజానాట్య మండలి అధ్యక్షులు బాబు, మైనారిటీ నాయకులు ఇమామ్, జంబు, భాస్కర్, మల్లేష్, నరసింహ, బాబు తదితరులు పాల్గొన్నారు.



# బోరబండలోని ఎన్నికల ప్రచారంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలోని ఎన్నికల ప్రచారంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా దివంగత మాగంటి గోపినాథ్ భార్య బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థి మాగంటి సునీత కి ఓటు వేయాలని కోరుతూ బోరబండ డివిజన్ లో ప్రచారంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ డిప్యూటీ ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసిన నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట కార్పొరేషన్ లోని నిజాంపేట లోని వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమి రాత్రికి రాత్రి కబ్జాల గురి అవుతుందని వాటిని కాపాడి ప్రజా అవసరాలకి వినియోగించాలని నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో ఉమామహేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రగతి నగర అధ్యక్షులు నరేంద్ర చౌదరి, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, బీజేవైఎం అధ్యక్షులు ఎన్ ఆర్ కె ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు



## కొండాపూర్ ఏరియా హాస్పిటల్ కి 50 కుర్చీలు డొనేట్ చేసిన బలరామ్ యాదవ్ బృందం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లోని ఏరియా హాస్పిటల్ లో 50 కుర్చీలు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రకృష్ణ కు సన్నీయాదవ్, నాగరాజు యాదవ్ కలసి డొనేట్ చేయడం జరిగింది. ప్రతీ రోజు వందలాది మంది పేదలకి ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, నర్సు లు సిబ్బందికి ఇవి ఉపయోగకరంగా ఉంటాయని ఈ కుర్చీలను అందించడం జరిగింది అని సమాజ హితం కోసం తాము ఇలాంటి హితోధికంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం అని సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ బృందం ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్ యాదవ్, రాజమోహన్ రావు, కృష్ణ యాదవ్, అశోక్ స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త నవంబర్ 06 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ 9.11.2025 ఆదివారం జరగడం వలన అందులో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో గల మత్స్య కళాశాల ఔట్ సోర్సింగ్ కమిటీ ఆధ్వర్యంలో మరియు వనపర్తి జిల్లా ఔట్ సోర్సింగ్ జేఏసీటి కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ సభకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులందరూ పాల్గొని సభను విజయవంతంగా చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ భరత్ కుమార్ మరియు వైస్ ప్రెసిడెంట్ జి పవన్ కళ్యాణ్ మరియు మత్స్య కళాశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## రుద్ర హెూమం చండీ హెూమం లో పాల్గొన్న కె.యం.ప్రతాప్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్ లో, శ్రీ కామాక్షి సమేత ఏకాంమ్రనాధ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో, మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నటువంటి రుద్ర హెూమం చండీ హెూమం తదితర పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, ఆలయ పునర్ నిర్మాణం చాలా చక్కగా జరిగిందన్నారు, దేవాలయ పుణ నవగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా, యజ్ఞ, యాగాలు, మహా కుంభాభిషేకాలు నిర్వహిస్తూ, మాణిక్య నగర్ బస్తీవాసులనే గాక,చుట్టు ప్రక్కల కాలనీ, బస్తి వాసులను కలుపుకొని పోతూ, ఆధ్యాత్మికను పెంపొందిస్తున్న మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు రాజేష్, ఖలీల్, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్,నాగరాజ్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మధు, జయేందర్ రెడ్డి, ఆలయ కమిటీ: సురేష్, రఘునాథరెడ్డి, గోపాల్ రెడ్డి, సలహాదారులు: ఇంద్రసేనారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, భీమప్ప,కాలనీ సీనియర్ సిటిజన్లు: పోచయ్య, కేవీఆర్ ప్రసాద్,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చార్యులు, మాణిక్య నగర్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డును తెరవాలనీ గ్రామస్తుల పిర్యాదు..

### గతంలో వేసిన రోడ్డు ఇప్పుడెలా ప్రయివేట్ వ్యక్తి స్థలం..

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్ లోని మక్తా మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్, మదీనా గూడ మెయిన్ రోడ్ కు వెళ్ళే రోడ్ ను మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద అక్రమంగా ఆక్రమించి ఫెన్సింగ్ వేసి నిర్మాణం చేపట్టిన దాన్ని తొలగించాలని కోరుతూ వివిధ కాలనిల వాసులు, మక్తా మహబూబ్ గ్రామస్థులు స్థానిక కార్పొరేటర్, జి హెచ్ ఎం సి, హైడ్రా అధికారులకు పిర్యాదులు చేసినట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ కాలనీ లో అపార్ట్ మెంట్ లు కొనుక్కొని నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్నామని, గతంలో మేము అపార్ట్ మెంట్ లు కొనుక్కున్నప్పుడు ప్రభుత్వ పాఠశాల ను ఆనుకొని మాకు సక్రమ రోడ్ మార్గం ఉండేదనీ తెలిపారు. ఈ రోడ్ గుండానే మేము రాకపోకలు సాగించేవారమని. మీ ఆధ్వర్యంలో జీ హెచ్ఎం సి కుడా గత సంవత్సరం సుమారు 2 కోట్లతో సీసీ రోడ్ కుడా వేసి సౌకర్యవంతగా రోడ్ ను అభివృద్ధి చేసారన్నారు. జేపీ నగర్ నుండి చందానగర్ కి అనుసంధానం చేయడంతో ప్రయాణికులు చాల సౌకర్య వంతగా ప్రయాణం సాగించేవారనీ పేర్కొన్నారు. ఉన్నట్టుండి ఒక రోజు ఈ రోడ్ పైన కాలనీ లో ఉంటున్న వి.కిషోర్ కుమార్ అను ఒక కబ్జా దారుడి కన్ను పడింది. ఈ రోడ్ తనదే అని తనకు పూర్వికుల ద్వార సంక్రమించిన ఆస్తి అని రోడ్ కి అడ్డంగా కంచె వేసి అందులో అక్రమ నిర్మాణం చేపట్టి కాలనీ వాసులకు అత్యంత ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఇదేం అని ప్రశ్నిస్తే భయ భ్రాంతులకు గురి చేసి మీ దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అని కంచే ని మరింత పటిష్ట పరిచి రోడ్ కి అడ్డంగా ఒక గోడ నిర్మాణం చేసి కాలనీ వాసులకు అనేక కష్టాల పాలు చేస్తున్నాడనీ ఆవేదన వ్యక్త%శ% చేశారు. గత వారం ఒక కంటైనర్ ని అడ్డంగా ఉంచి రోడ్డు ను పూర్తి గా కబ్జా చేశాడనీ తెలిపారు. కావున తమరు దయార్ద హృదయం తో స్పందించి ఈ విషయం పైన తగు చర్యలు తీసుకొని రోడ్ కి అడ్డంగా అక్రమంగా నిర్మించిన గోడను మరియు కంటైనర్ బాక్స్ ను తొలిగించి ఆ రోడ్ ని పునరుద్ధరించి మా కాలనీ వాసులకు తగు న్యాయం చేయాలని కోరారు. గత 5 సంవత్సరాల. గూగుల్ దాయ చిత్రాలను తమరి పరిశీలనార్థం ఇందులో జత చేస్తున్నామన్నారు. గత 30 ఏళ్ళ క్రితం బీటీ రోడ్డు గత 30 ఏళ్ళ క్రితం ప్రభుత్వ నిధులతో బీటీ రోడ్డు వేశారని, అప్పుడు ఇటు అటు రాకపోకలకు సులువుగా ఉండేదని స్థానికులు తెలిపారు. మద్యలో ప్రైవేటు వ్యక్తి వచ్చి రోడ్డును అక్రమిస్తే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. లోపాయకారి ఒప్పందం ఏమైె ఉంటుందా అనే అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి కబ్జా ను తొలిగించి రోడ్డు ను పునరుద్ధరించాలని లేదంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆది వంద సంవత్సరాల రోడ్డు గగారం మల్లేష్ మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి వెళ్ళే ఈ రహదారి వంద సంవత్సరాల కంటే



ముందు నుండే వాడుకలో ఉందనీ దీని ద్వారా నే తమ తాతలు, తండ్రులు, తాము రాకపోకలు సాగించేవారమని గ్రామస్థుడు గంగారం మల్లేష్ తెలిపాడు. ఈ మద్యలో ఎవరో కబ్జాదారులు వచ్చి స్తలం మాది అంటూ అడ్డుకోవడం సరికాదని, దాన్ని ఆపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఇప్పటికైనా దాన్ని కబ్జా దారుల నుండి రోడ్డు ను కాపాడాలని డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి విజయం కోసం ఇంటింటి కీ కుంకుమ బొట్టు కార్యక్రమం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ బిజెపి పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి ని గెలిపించడమే లక్ష్యంగా ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్లో బూత్ నంబర్ 85, 86ల లో బొట్టు కార్యక్రమం ఘనంగా జరిగింది. జూబ్లీహిల్స్ నియోజ కవర్గంలో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి ని ఘన విజయానికి చేర్చడమే లక్ష్యంగా, ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ మహిళలు ఏకతాటిపైకి వచ్చి విశేషంగా బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా శక్తి, భక్తి, మరియు రాజకీయ నిబద్ధతల కలయికగా నిలిచి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఉదయం నుంచే మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో, భక్తి భావంతో కార్యక్రమ స్థలానికి చేరుకొని, దీపక్ రెడ్డి గెలుపు కోసం ప్రార్థనలు చేస్తూ బొట్టు పెట్టడం ప్రారంభించారు. శుభగీతాలు, మంగళ హారతులతో కార్యక్రమం పండగ వాతావరణంలో సాగింది. ఈ వేడుకలో పాల్గొన్న మహిళలు ఒకే స్వరంతో తెలిపారు. దీపక్ రెడ్డి నిజాయితీ, అభివృద్ధి, సేవాభావం కలిగిన నాయకుడు. అలాంటి నాయకుడునీ గెలిపించడం మనందరి బాధ్యత. అందుకే ఈ బొట్టు కార్యక్రమం ద్వారా ఆయన విజయానికి మేము మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నాంఅని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు బి. విజయ్ కుమార్ పాల్గొని మహిళలను ప్రోత్స హించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన వారిలో మహిళా నాయకురాలు సాధినేని గీత , లంకల హారిత దీపక్ రెడ్డి , సురా సోనిత ,సునీత , రాజు , రాజీవ్, అంజలి, దివ్య, జ్యోతి, రీనా లు ముఖ్య పాత్ర లను




పోషించారు. మియాపూర్ నుండి బీజేపీ సీనియర్ నాయకుడు నల్లూరి పట్టాభిరాం , పొలిటికల్ అనలిస్ట్ కన్నికంటి ప్రభాకర్ రావు , నరేష్ , రమేష్ , కృష్ణ తదితరులు లు హాజరై మహిళలను అభినందించారు. వీరు మాట్లాడుతూ..ఇలాంటి భక్తి, సాంప్రదాయంతో కూడిన మహిళల మద్దతు బీజేపీకి బలం. దీపక్ రెడ్డి తప్పకుండా ప్రజల ప్రేమను గెలుచుకుంటారు అని అన్నారు. బూత్ నంబర్ 85, 86 ప్రాంతాల్లోని మహిళలు, యువతులు, సఖీకేంద్ర ప్రతినిధులు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో బాల్య వివాహాల అవగాహన కార్యక్రమం

### పెద్ది గారి రంజిత్ కుమార్

### లిలిఆడపిల్లలకు తొందర పెళ్లి చేస్తే వాళ్ళ భారం తక్కువ అవుతుంది అని తల్లిదండ్రుల ఆవేదన - కానీ అది వాళ్ళ కూతుర్ల మీద పెద్ద భారం పడుతుంది అని వాళ్ళు ఆలోచన చేయలేక పోతారు -ఆర్డిఓ సమన్వయ కర్త ముబీన్

**నీలగిరి వార్త నవంబర్ 06 వనపర్తి జిల్లా ప్రతినిధి**

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ వారు 100 రోజుల ప్రణాళికలో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో బాల్యవివాహాల గురించి అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డిఓ సమన్వయ కర్త ముబీన్ మాట్లాడుతూ దేశంలో బాలబాలికలకు కుటుంబంలో ఆర్థిక సమస్యలు కావచ్చు మరి పేదరికం కావచ్చు,మరియు ఇతర వేరే ఇంకేమైనా కావచ్చు కానీ చిన్న వయసులోనే పెళ్లిళ్లు చెయ్యడం ఎక్కువ అవుతున్న పరిణామంలో ఇళ్లలో ఎక్కువ మంది అమ్మాయిలు ఉంటే వారికి పెళ్లిలు తొందరగా చేస్తే కుటుంబ భారం కూడా తగ్గుతుంది. అని భావించి తల్లిదండ్రులు చిన్న వయసులోనే అమ్మాయిలకు బాల్య వివాహాలు చేస్తున్నారని,అలా చేస్తే అమ్మాయి చిన్న వయస్సులోనే గర్భం దాల్చడంతో వారి ఆరోగ్యం మీద చాలా ప్రభావం చూపుతుందని పుట్టబోయే పిల్లలకు కూడా చేడు ప్రభావం ఉంటుందని తెలియచేశారు అలాగే జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఆ సమస్యలకి తట్టుకుని మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత




స్థాయికి చేరాలని సూచించారు. ఒక వేళ ఎవరైనా చట్టవ్యతిరేకంగా బాల్యవివాలు చేసినా,బాలకార్మికులుగా పనిలో ఉంచినట్లు అయితే,వెంటనే యాక్సిస్ టు జస్టిస్ వారికి కానీ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 వారికి కానీ,డయల్ 100 పోలీస్ వారికి కానీ, అంగన్వాడి టీచర్ కి తెలియచెయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయ చంద్ర,అధ్యాపకులు దశరథ, మాట్లాడుతూ..విద్యార్థులకు జీవననైపుణ్యంతో పాటు,చదువు, మరియు సామాజిక అంశాలపై మీదు అవగాహన కలిగి ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం అనిత, చిన్నబాబు, అనిల్, క్రాంతి, తిరుపతి, యశ్వంత్, మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే...ఆందోళన బాట తప్పదు

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో స్పష్టం

**నీలగిరి వార్త హైద్రాబాద్ ప్రతినిధి**

గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచే సింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వర



లో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సోలార్ వాడండి విద్యుత్ బిల్ తగ్గించుకోండి

**సోలార్ పవర్ పెట్టించుకోండి**

**78,000 ఆదా చేసుకోండి**

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా దేవరకొండలో సోలార్ పవర్ ప్రాజెక్టు సంబంధించి టాటా మరియు ఆదాని గ్రూప్ కి సంబంధించిన ఏజెన్సీస్ స్థానిక అయ్యప్ప ఏజెన్సీస్వామి దేవాలయం పక్కన ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పాల్గొన్నారు ప్రధానమంత్రి గర్ కా యోజన స్కీం కింద 78 వేల రూపాయలు సబ్సిడీ ఉన్నదని మీయొక్క కరెంటు బిల్లును 10 సంవత్సరాలలో కట్టే బిల్లు ఈ సోలార్ సిస్టంకు ఈఎంఐ ద్వారా చెల్లిస్తే 25 సంవత్సరములు మీరు ఫ్రీ విద్యుత్ వాడుకోవచ్చని ఏ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మన యొక్క అకౌంట్ లో ప్రధానమంత్రి గర్ కా యోజనకింద 78 వేల రూపాయలు మన అకౌంట్ లో పడతాయని 1200 నుండి 1500 వరకు కరెంటు బిల్లులు వచ్చే ప్రతి ఒక్కరు సోలార్ ప్యానల్ ను పెట్టుకొని భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఒక భాగమైన సోలార్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శివ సాయి ఎనర్జీస్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధా శ్రీనివాస్ శివ సాయి మార్కెటింగ్ మేనేజర్ గల్లి రాంప్రసాద్ దేవరకొండ టాటా ఆదాని పవర్ ప్రాజెక్టు డీలర్ నీలా సంజీవ్



కుమార్ నల్గొండ జిల్లా మాది ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీరల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రల ప్రభాకర్ వాసవి కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి గుద్దేటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు...

# పులియా నాయక్ మృతి బాధాకరం



**దేవరకొండ నీలగిరి వార్త**

చందంపేట మండలంలోని ధర్మానాయక్ తండలో లాలూ నాయక్ రమావత్ పెద్దన్న రామావత్ పూలియా నాయక్ మరణించడం జరిగింది. ఆ కార్యక్రమానికి ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ హాజరై భౌతిక కాయాని పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# బిసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ లు ఇవ్వాలి

**- బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మౌన దీక్షలో వక్తలు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంత రిజర్వేషన్ సాధించుకునే వరకు బీసీల ఉద్యమం ఆగదని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ లు అన్నారు. గురువారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చలమల్ల నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మౌన దీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంతే స్థాయిలో సీట్లు కేటాయించాలని ఓట్లు బీసీల వైతే రాజ్యాధికారం అగ్రవర్ణాలకు అవుతుం దన్నారు. బీసీ జనాభా గత పది సంవత్సరాలలో గణనీయంగా పెరిగిందని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన జనాభా లెక్కల్లో పది శాతం తగ్గించి చూపించి ఒదన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాదని రాష్ట్రంలో 60 ఉన్న బీసీలకు 60 రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. ఎవరు ఏ జెండా పట్టు కున్న బీసీలమంతా ఒక్కటేనని అన్ని రంగా ల్లో బిసి జనాభా ఎంత ఉందో అంత శాతం రిజర్వేషన్ సాధించుకునేందుకు ఉద్యమిస్తామని అన్నారు. విద్యా ఉపాధి రాజకీయ



రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు బైరు వెంకన్న గౌడ్, అప్పం శ్రీనివాస్ రావు, నల్లగుంట్ల అయోధ్య, సిపిఎం జిల్లా నాయకులు మట్టి పల్లి సైదు లు, ఆకుల లవకుశ, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, దంతాల రాంబాబు, నరేందర్, కోన మల్లయ్య, తప్పెట్ల శ్రీరాములు, నిద్ర సంపత్, నారబోయిన కిరణ్, ఆయా కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**బీసీ నేత సురేష్ యాదవ్**

**నీలగిరి వార్త / నల్గొండ జిల్లా బ్యూరో/ నవంబర్ 6**



పార్టీలకు అతీతంగా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి బీసీ ల సత్తా చాటుదామని బీసీ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ పిలుపునిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలందరూ ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ గెలుపు కోసం పని చేయాలని కోరారు.బీసీలందరూ ఇప్పుడు ఐక్యంగా ఉండి నవీన్ యాదవ్ ను గెలిపించుకోకపోతే వచే ఎన్నికల్లో ఏ పార్టీ కూడా బీసీలకు టికెట్ లు ఇవ్వరని అన్నారు. గత 10 సంవత్సరాల నుండి పార్టీలకు అతీతంగా నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో పెద్ద ఎత్తున స్వచంధ కార్య క్రమాలు నిర్వహిస్తూ ఎంతో మంది పేద వాళ్లకు ఆర్థిక సహాయం చేస్తూ పేద విద్యార్థులను చదివిస్తున్నారని అన్నారు.

# అకాల వర్షాలకు పంట నష్టపోయినరైతుల్నిఆదుకోవాలి బిఎస్పిపార్టీ మునగాల మండల అధ్యక్షుడు కోటమన్మధుడు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 6**

మునగాల: మండలంలో పలు గ్రామాల్లో తుఫానుకు ఎన్నో వేల ఎకరాలు నేలమట్టం కావడం జరిగింది, అయిన రైతులు పంట మీద ఆశతో పడిపోయిన వరి కొయ్యలు లేపి కట్టలు కట్టుకొని మళ్లీ వాటిపై కొంత పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. ఇట్టి విషయాన్ని ప్రభుత్వం గుర్తించి రైతులకు ఇస్తానన్న పైసలు మంజూరు చేయాల్సిందిగా బిఎస్పి పార్టీ తరపున మండల అధ్యక్షుడు కోటమన్మధుడు, డిమాండ్ చేయడం జరిగింది తాడువాయి గ్రామంలో1, కోట శ్రీరాములు వెంకయ్య 2,బెల్లి సంధ్యారాణి రోశయ్య, ఈరి పొలంలో నీళ్లు కొట్లాడుతున్నవి అయిన వాళ్లు పంటను కాపాడుకోవడం కోసం ఏడు రోజుల నుంచి కూలి వాళ్ళని పెట్టుకుని కట్టల కట్టించుకొని ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం గుర్తించి రైతులను ఆదుకోవాల్సిందిగా బిఎస్పి పార్టీ తరపున డిమాండ్ చేశారు.



# వరి పంట నష్టపోయిన రైతాంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**సి.పి.ఐ.రాష్ట్రకార్యవర్గసభ్యులు**

**సి.పి.ఐ.జిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 6**

మునగాల:వరిపంట పంటనష్టపోయిన రైతాంగానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఆదుకోవాలి.గన్న చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, సిపిఐ జిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, గురువారం మునగాల మండల పరిధిలోని మెంత తుఫాన్ కి మరియు భారీవర్షాలకు క్రింద పడి పోయిన వరి పొలములను వారు పరిశీలించారు,ఈ సందర్భంగావారు మాట్లాడుతూ,వరి పంట కింద పడి పోవటంతో రైతాంగం లక్షలాది రూపా యలు నష్టపోయారని వారు అన్నారు. రాష్ట్రప్రభుత్వం 10000 రూపాయలు ప్రకటించిన విషయం మంచిదే కానీ, నష్టపోయిన రైతందానికి ఏ మాత్రం సరిపోవని సరిపోవని,పెట్టుబడులు విపరీ తంగా పెరిగిపోయాయని వారన్నారు. ఈసంవత్సరం యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని వారన్నారు. రైతాంగం అధిక వడ్డీలకు తెచ్చి పెట్టు బడులు పెట్టారని, తీరాపంట చేతికొచ్చి సమయంలో నష్టపోవాల్సి వచ్చిందని వారన్నారు.ఇంకా అనేక మండలాల్లో వ్యవసాయ అధికారులు పరిశీలించడం లేదని



తక్షణమే వ్యవసాయఅధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి నిజమైన నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని నష్టపోయిన రైతాంగానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల చెర్రీ 20000 చొప్పున ఇచ్చి ఆదుకోవాలని వారుప్రభుత్వాలు లనుడిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర రైతుసంఘం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మునగాల సిపిఐ కార్యదర్శి చలంచర్ల ప్రభాకర్, ప్రతి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి దళిత బిడ్డ చదువులో రాణిస్తుంది కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన లంజపల్లి సౌజన్య"

**ఆర్థిక ఇబ్బందుల్లో విద్యార్థి కుటుంబం ఎంబిబిఎస్ చదువుకు**

**ఏడాదికి నాలుగు లక్షల ఖర్చు**

**దయార్థ హృదయంగల,దాతల సహాయం కోసం ఎదురుచూపు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 6**

మునగాల: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన లంజపల్లి నాగరాజు-కల్పన దంపతుల కూతురు సౌజన్య చిన్ననాటి నుండి చదువులో రాణిస్తుంది డాక్టర్ కావాలనేదే తన కోరిక, దీంతో వరుసగా నాలుగుసార్లు నీట్ ప్రవేశ పరీక్షల కు హాజరై ఎట్టకేలకు ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్షలు ఉత్తీర్ణురాలై 8620 ర్యాంకు సాధించి ఏ కేటగిరీలో అర్హత సాధించిన సిద్దిపేట సురభి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది, సౌజన్య తండ్రి నాగరాజు కారు డ్రైవర్ గా, జీవనం సాగిస్తున్నాడు, తల్లి కల్పన గత నెల ఆరవ తేదీన క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందింది. కల్పనా చికిత్స కోసం నాగరాజు దొరికిన చోట 4 లక్షల రూపాయలు అప్పులు చేసి వైద్యం చేయించినప్పటికీ ఫలితం లేకపోయింది,( ప్రస్తుతం నాగరాజుకు సౌజన్యను చదివించే ఆర్థిక స్తోమతలేదు తనకుమార్తె ఎంబిబిఎస్ పూర్తి చేయాలంటే సుమారు 25 లక్షల వరకు ఖర్చు అవుతుంది, దయార్థ హృదయం కలిగిన దాతలు, ముందుకొచ్చి ఆర్థిక సహాయాన్ని అందిస్తే కుమార్తెను డాక్టర్ను చేసి పేద వర్గాలకు వైద్యం చేయిస్తానని నాగరాజు అంటున్నాడు, ఎంబీబీఎస్ పూర్తి చేయాలంటే స్టేషన్ హాస్టల్ ఫీజులు తదితర ఖర్చులు సుమారు 25 లక్షల వరకు అవుతుందని, దయార్థ హృదయం గల దాతలు సహాయం చేయాలని, అకౌంట్ నెంబర్: 445508 72625, ఐఎఫ్ఎస్సి కోడ్: 0021656, ఫోన్ పే గూగుల్ పే: నెంబర్, 8332 875420సౌజన్య, తండ్రి నాగరాజు కోరుతున్నారు.



# విజయవంతంగా ముగిసినఉచిత హెల్త్ క్యాంప్ శిబిరం

**నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 06:**

మండలంలోని అడవితుమ్మలపల్లిలోఉచిత మెగా వైద్యశిబిరం యశోద వైద్య నిపుణులు మలక్ పేట్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో 300 మందికి ఏఎంసీ మాల్ డైరెక్టర్ కందికట్టే సరస్వతి వెంకటేష్ ఆధ్వర్యంలోఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరమనేని చైతన్ రావు ఆర్గనేజర్లు వాదాసు యాదయ్య ఆకిటి మహేష్ అన్నేపాక చిరంజీవి నాగరాజు బైకాని వెంకటయ్య రేవెల్లి యాదయ్య శ్రీకాంతు సంకోజు వీరాచారి ఏ.శంకర్ సన్నాయిల శంకర్ డాక్టర్స్ సిబ్బందివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.









# అమెరికా సాఫ్ట్వేర్స్ చికోటి అవినాష్ సింధూర దంపతులకు ఘన సన్మానం





**సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవములో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త చికోటి వెంకటేశం వరలక్ష్మి దంపతులు శ్రీనివాస క్లాత్ స్టోర్ అధినేత వారి కుమారుడు కోడలు అమెరికా సాఫ్ట్వేర్స్ చికోటి అవినాష్ సింధూర దంపతులు కార్తీకమాసం పూజలు సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి రేణుక ఎల్లమ్మ ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అమెరికా సాఫ్ట్వేర్స్ చికోటి అవి నాష్ సింధూర దంపతులను శాలువాతో సత్కరించి యాదగిరిగుట్ట లడ్డు ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిజ్జాల శ్యాంసుందర్ సుకన్య అమెరికా, రఘునందన్ ధరణి సాఫ్ట్వేర్, హైదరాబాద్ ఉప్పల చండీశ్వర్ రాధాగుప్త, ప్రముఖ వ్యాపారవేత్త చింత దయాకర్ ధనలక్ష్మి, సిద్దిపేట ప్రముఖ వ్యాపారవేత్త బిజ్జాల శ్యాంసుందర్, వీరేశం భారతి, అమర్నాథ్ అపర్ణ, హేమలత రాజేందర్, ఎంఈఓ రిటైర్డ్ జనగాం, బిజ్జల నాగమణి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీలో పేరకపోయినా మురుగునీరు

## దుర్గంధంతో స్థానికులు ఇబ్బంది

**నీలగిరి వార్త వైరా/బీ**

వైరా మున్సిపాలిటీ పరిధిలో కొన్నిచోట్ల డ్రైనేజీలో మురికి నీరు పేరకపోయి .అస్తవ్యస్తంగా ఉన్నాయి అధికారులు నిర్లక్ష్యం వల్ల డ్రైనేజీలో మురుగునీరు నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని స్థానికులు అంటున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ డ్రైనేజీలో పూడికలను ప్రతిరోజు శుభ్రపరచాల్సి ఉంది. ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలి ఎప్పటికప్పుడు డ్రైనేజీలు శుభ్రపరచుకోవాల్సింది గా చూడాలి. శానిటైజర్ ద్వారా వీధుల్లో దోమల బెడద నివారించాలి అంటురోగల నివారణకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సుందరయ్య నగర్ ఐదో వార్డులో డ్రైనేజ్ గత వారం రోజులుగా చెత్తాచెదారం పేరకపోయి పలు రోగాలు వస్తాయని పేరుకుపోయిన డ్రైనేజీలను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# హంటర్ రోడ్ వరద ప్రాంతానికి విముక్తి కొరకు,పన్నెండు మొరిలా దగ్గర

## హంటర్ రోడ్డు వరద బాధితుల ధర్నా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం హంటర్ రోడ్ సాయినగర్, సంతోషిమాత కాలనీ, భద్రకాళి కాలనీ, ఎన్టీఆర్ నగర్, బృందావనం కాలనీ రామన్నపేట, లో గత 12 సంవత్సరాల నుండిఈ ప్రాంతము ముంపునకు గురి కాబడి అపారమైన ఆస్తి నష్టం ప్రాణనష్టం జరుగుచున్నది ఈ విషయాన్ని ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాలకులకు అధికారులకు ఎన్నోసార్లు మా సమస్యను వారికి విన్నవించడం జరిగింది. అయినప్పటికీ మా సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా ఉంటుంది 12 మోరీల నుండి ప్రవహించు వరదను నేరుగా మొలుగు రోడ్డు వైపు తరలించగలరు బొంది వాగులోకి వచ్చే వరదనీటి సామర్థ్యాన్ని బట్టి విస్తరించి రిటర్నింగ్ వాల్ నిర్మించి ఆ నీటిని నేరుగా భద్రకాళి రిజర్వాయర్ లోనికి పంపించి వరద ముంపు నుండి అన్ని కాలనీలను రక్షించగలరని మా యొక్క మన్నవి ఈ కార్యక్రమం లో తాళ్ల పెల్లి రమేష్, చింతానూరి రవీందర్,పగడాల వెంకటేశ్వర్లు, మల్లెల సిద్దిరాములు, కుసుమ రమేష్, పూజారి కుమారస్వామి సంజీవకుమార్, తోట శ్రీనివాస్,ముప్ప కాంతయ్య, వలబోజు శ్రీనాథ్ శ్రీహరి, నరసింహ రెడ్డి,దయసాగర్, మధు,సామల సురేష్, పాండు హరి,రాజేష్, రఘు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# పటిష్ట కార్యచరణ తో వరద ముంపు నివారణ చర్యలు. జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

## బల్దియా కమిషనర్ తో కలిసి ముంపు ప్రాంతాల్లో సందర్శన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పటిష్ట కార్యచరణ తో వరద ముంపు నివారణ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తెలిపారు.గురువారం వరంగల్ నగరంలోని ప్రాంతంలోని వరద ముంపు కు ప్రభావితమైన చిన్న వడ్డేపల్లి చెరువు పరిసర ప్రాంతాలు, లక్ష్మి గణపతి కాలనీ, ఎల్బీనగర్ లోని అంబెడ్కర్ నగర్, ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి ముంపు సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్, రెవిన్యూ, మునిసిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక డ్రెయినేజీ వ్యవస్థలను సమీక్షించి, నీటి ప్రవాహ మార్గాలను సరిచేసే చర్యలు తక్షణం చేపట్టాలని సూచించారు.కలెక్టర్ ప్రజల సమస్యలను నేరుగా విని, త్వరితగతిన ఉపశమన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్ సురేష్ జోషి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఇరిగేషన్ ఈ ఈ కిరణ్ బల్దియా ఈ ఈ సంతోష్ బాబుడి ఈ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లులో సందడి చేసిన సినీ నటి శ్రీలీల

## వరంగల్ లో ఆర్ఎస్ బ్రదర్స్ 15వ షోరూం ప్రారంభించిన సినీ నటి శ్రీలీల.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని స్టేషన్ రోడ్ ప్రాంతంలో సునీల్ కాంప్లెక్స్ లో ప్రముఖ వస్త్ర వ్యాపార దిగ్గజ సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ వారి అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన 15వ షోరూమ్ ని ప్రముఖ సినీ నటి శ్రీలీల గురువారం ఉదయం ప్రారంభి ంచారు ఈ సందర్భంగా సినీ నటి శ్రీలీల మాట్లాడుతూ చారిత్రాత్మక నగరమైన ఓరుగల్లుకు రావడం సంతోషకరమని ఆర్ఎస్ బ్రదర్స్ షోరూంలో నాణ్యతతో కూడిన వస్త్రాలతోపాటు అందరికీ అందు బాటులో ఉండే ధరల్లో అత్యాధునిక డిజైన్లు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్ పర్సన్ ఓల్డ్ టైం డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థ సాంప్రదాయాన్ని ఆధునిక ఫ్యాష న్లను మేళవించి భారత దేశవ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువ అవుతుందని అందులో భాగంగా వరంగల్లులో సరికొత్త షోరూం వైవిద్య భరితమైన అభిరుచులు కలిగిన నగర వాసుల హృదయాలను మెప్పిస్తుందని అన్నారు. షో రూంలో విక్ర యానికి అందుబాటులో ఉంచిన వస్త్రాల్లో కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబించే ఉమెన్స్ వేర్ మెన్స్ వేర్ కిడ్స్ వేర్ రూ.149 నుండి అందుబాటులో ఉంటాయని, కంచిపట్టు చీరలు, డిజైన్ లెహంగాలు మొదలుకొని పర్వాదినాల్లో ధరించే కుర్తాలు ఆకర్షణీ




యమైన వెస్టన్ వేర్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమంలో యజమాన్యం తరపున ఎస్. రాజమౌళి టి.ప్రసాద్ రావు, సిబ్బంది, స్థానిక కార్పొరేటర్లు చింతాకుల అనిల్, మరుపల్ల రవి, నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, ఆకుతోట శిరీష్, జన్ను అనిల్, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు హాజరయ్యారు. సినీ నటి శ్రీ లీలను చూడటానికి షో రూమ్ వద్దకు భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు.

# స్టేడియం లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

## నగర మేయర్ గుండు సుధారాణి. జే ఎన్ ఎస్ స్టేడియం లో ఆర్మీ అగ్నివీర్ ర్యాలీ నేపధ్యం పనుల పరిశీలన.49 వ డివిజన్ లో వరద ముంపు ప్రాంతాల పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జే ఎన్ ఎస్ స్టేడియం లో బల్దియా చేప ట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధా రాణి అధికారులను ఆదేశించారు. గురు వారం జే ఎన్ ఎస్ స్టేడియం తో పాటు 49 వ డివిజన్ లలో వరద ప్రభావం తో దెబ్బతిన్న ప్రాంతాలలో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా జే ఎన్ ఎస్ స్టేడియం లో సందర్శించిన తరుణం లో మేయర్ మాట్లాడుతూ బల్దియా తరపున స్టేడియం లో ఫ్లోరింగ్ లైటింగ్ గ్రావెల్ పనులను పూర్తి చేయాలని ఆర్మీ అగ్నివీర్ ర్యాలీ నీ దృష్టి లో ఉంచుకొని పరిసరాలు శుభ్రం గా ఉండేలా చూడాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.బల్దియా పరిధి 49 వ డివిజన్ లోని ప్రగతి నగర్ రామకృష్ణ కాలనీ తార గార్డెన్ ప్రాంతాలు ముంపు కు గురికాకుండా చర్యలు చేపట్టాలని డివిజన్ లో శాశ్వత ప్రతిపాదికన భవిష్యత్తులో ముంపునకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇందుకోసం నాలా లను నిర్మించడం , ఎప్పటికపుడు డ్రైన్ లలో చెత్త లేకుండా డిసిల్టింగ్ తొలగించడం ర్యాంప్ లను తొలగించడం తో పాటు వరద ప్రభావానికి దెబ్బతిన్న అంతర్గత రోడ్ల కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వరద



ముంపు శాశ్వత పరిష్కారానికి అధి కారులు ప్రణాళికలు తయారు చేయాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మానస రాంప్రసాద్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి వై ఎస్ ఓ అశోక్ ఆర్మీ మేజర్ గురుదయాల్ సింగ్ ఈ ఈ లు రవి కుమార్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ సారంగం సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ లు విజయ లక్ష్మీ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దీపోత్సవంలో దీప కాంతుల సంబరాలు

# వెయ్యి దీపాలతో మూడు లక్షల వత్తుల కాంతులు

## టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా దీపోత్సవం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 6:**

కార్తీక మాసం సందర్భాన్ని పురస్కరించు కుని స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో బుధవారం రాత్రి టిటిడి కార్యాలయం ముందు ఘనంగా దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెయ్యి కుండీలలో మూడు లక్షల వత్తులను వెలిగించటంతో పెవిలియన్ గ్రౌండ్ ప్రాంతం దీప కాంతులతో వెలిగిపోయింది. స్థానిక టీటీడీ కార్యాలయం ముందు వేదికపై శ్రీ వెంకటేశ్వర స్వామివారి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు వేదిక ముందు బల్లలు ఏర్పాటు చేసి వాటిపై 1000 కుండీల దీపాలు ఒక్కొక్క కుండీలలో 365 ఒత్తులను ఉంచారు దీపోత్సవ కార్యక్రమానికి ముందు ప్రవచనకర్త వనం తేజశ్రీ భక్తులకు కార్తీక మాసం వైశిష్ట్యాన్ని వివరిస్తూ ప్రవచనం చెప్పారు. సామాజిక సమరసతా ఖమ్మం జిల్లా వేదిక ఉపాధ్యక్షులు కొండేటి గోపి కృష్ణ దంపతులు మందడపు శంకర్ రెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. టీటీడీ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీపోత్సవ కార్యక్రమానికి సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి కేసర జైపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, జిల్లా కార్యదర్శి రాఘవ, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, బిసి జేఏసీ కన్వీనర్ పెరుగు వెంకటరమణలు దీపో త్సవ కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. సుబ్రహ్మణ్య శర్మ కార్తీక



మాసం గురించి వివరిస్తూ పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం సుబ్ర మణ్యం శర్మతో పాటు, రామకృ ష్ణారెడ్డి, జయపాల్ రెడ్డి తదితరులు దీపా లను వెలిగించడంతో దీపోత్సవ కార్య( కమాన్ని నిర్వహించారు. అనంతరం దీపో త్సవంలో పాల్గొన్న భక్తులు, మహిళా భక్తులు దీపాలను వెలిగించడంతో ఎవిలియన్ గ్రౌండ్ ప్రాంతం వెలుగులతో సంబర అంబరాన్నంటాయి. అనంతరం పూజారి సుబ్రహ్మణ్య శర్మ భక్తులకు తీర్థ ప్రసా దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, పాటి మల్లారెడ్డి, ఉప్పల సత్యనా రాయణ రెడ్డి, చింత కింది హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం

## జిల్లా స్థాయి క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ధర్మసాగర్ మండలం కరుణపురం లోని స్టేషన్ ఘనపూర్ మహాత్మా జ్యోతిబా పూలె బిసి బాలుర గురుకుల పాఠశాలలో డిస్ట్రిక్ట్ లెవల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ప్రారంబొత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సా హపరిచారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలె, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులను ఎల్లప్పుడూ స్మరించు కోవాలని, ఆ మహనీయుల వల్లే నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సమా జంలో తల ఎత్తుకొని జీవించగలుగు తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో అంబేద్కర్ గారి 125జయంతి ఉత్సవా లను ఘనంగా నిర్వహించేందు ఎం చేద్దామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అడిగినప్పుడు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 119ని యోజకవర్గాలలో గురుకులాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించానని, నా ప్రతి పాదన తో రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాలలో బిసి, ఎస్సి, మైనార్టీ గురుకు లాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1020గురుకుల పాఠశాలకు, 400కు పైగా కస్తూరిభా గాంధీ పాఠశాలలు, 200పై చిలుకు మాడల్ పాఠశాలలు ఉన్నాయని మొత్తం 1600 పైగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సుమారు 8లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువు కుంటు న్నారని అన్నారు. గురుకుల విద్యార్థులు దేశంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధిం చడంతో పాటు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సీట్లు సాధిస్తున్నారని కొనియా డారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని వెల్లడించారు. మరింత



అంకిత భావంతో ఉపాధ్యాయులు పని చేయడంతో పాటు నైపుణ్యంతో కూడిన విద్యా బోధన అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం విద్య అందరికీ అందుబాటులో ఉందని కానీ నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు, గురుకులాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నియోజకవర్గానికి ఒక యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు విద్యా శాఖ మంత్రిగా పని చేశానని రాష్ట్రం లో గురుకులాలు ఏర్పాటు చేయడం, పాఠశాలలను అభివృద్ధి చేయడానికి కృషి చేసానని అన్నారు. గురుకులాల అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో అర్సీవో రాజ్ కుమార్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు, క్రీడాకారులు, ఇతర అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేటలో మౌన దీక్ష

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ జెఏసి జిల్లా వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి జెఏసి మౌన దీక్ష కార్యక్రమానికి బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. నర్సంపేట మౌన దీక్షలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర బిసి జెఏసి నవంబర్ 2వ తేదీన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర బిసి జెఏసి రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిసి జెఏసి నాయకులు ప్రకటించిన అష్టాంగ ఆందోళనలలో భాగంగా గురు వారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరుగు తున్న బీసీ ల మౌన దీక్షలను వరంగల్ జిల్లాలో ఎక్కడికక్కడ బిసి జెఏసి, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో పాటు మూతికి నల్ల గుడ్డలు కట్టుకుని మౌన దీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జనాభాలో 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో ఎలా ఇచ్చారని జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుండా అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగా, ఓట్లు వేయించుకునే యంత్రాలుగానే వాడుకుంటున్నారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే మద్దతును ఇచ్చిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. బీసీ జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. బిసి జెఏసి ఆధ్వర్యంలో డిసెంబర్ మొదటి వారంలో పెద్ద ఎత్తున బీసీల ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, అదే విధంగా జనవరి 4వ వారంలో లక్షల




మందితో వేల వృత్తులు.కోట్ల గొంతుకలు అనే నినాదంతో హైదరాబాదులో మిలియన్ మార్చ్ తరహాలో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మౌన దీక్ష కార్యక్రమానికి బీసీ కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, లంబాడి జెఏసి లు మద్దత్తు తెలిపారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కడారి సురేష్ యాదవ్, కురిమిల్ల రమేష్, కో చైర్మన్లు చిలువేరు కొమ్మాలు, ఓర్సు సాంబయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల జెఏసి వైస్ చైర్మన్ కానుగుల కుమారస్వామి, బీసీ మండల నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, శాలివాహన సంఘం అధ్యక్షులు చిలువేరు కొమురయ్య మేదర సంఘం జిల్లా నాయకులు శేర్ల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గొలనకొండ రవీందర్, ఉపాధ్యక్షుడు సూత్రపు సాంబయ్య, వల్లాజి సురేష్ కుమార్, కార్యదర్శి మొగిలిచర్ల రవీందర్, లంబాడి జెఏసి నాయకులు గుగులోతు కిషన్ నాయక్, జాటోతు బాలు నాయక్, భూక్య హరి ఎమ్మార్పీఎస్ నాయకులు నిరంజన్ మునిగె యాకూబ్, మాదాసి బాబు, గుండేటి వీరేష్ లంబాడి జెఏసి నాయకులు గుగులోతు కిషన్ నాయక్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కల్వచర్ల సత్యనారాయణ, మారేడుగొండ బ్రహ్మచారి, వడ్డెర సంఘం నాయకులు ఆలకుంట నాగులు బొంత శివ, బీసీ నాయకులు పాలడుగుల రాజేందర్, మేడి సంతోష్, మొగ్రి కట్టయ్య బీసీ సంఘం నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు, ఈనెల 11వ తేదీన సీరియల్ నంబర్ 2 పై ఓటు వేయాలని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర దండోరా ఐక్య వేదిక ఆధ్వర్యంలో దళితుల ఆత్మీయ సమావేశం బీజేఆర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ఏఐసీసీ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. సంపత్ , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి, సమాన న్యాయం, సామాజిక గౌరవం ం ఇవే మా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయాలు" అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం, దళితుల గౌరవం కోసం నవీన్ యాదవ్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. దళిత వర్గీకరణ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిష్కపటమైన చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు. దళిత వర్గీకరణపై కేబినెట్‌లో చర్చించి తీర్మానం ఆమోదించాం. అమలు దిశగా క్రమపద్ధతిగా ముందుకు సాగుతున్నాం. ఇది ఓటు రాజకీయాల కోసం కాదు, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న దళిత వర్గాల న్యాయ హక్కు సాధించడానికే" అని అన్నారు..ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి గారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ వెంగల్‌రావు నగర్ డివిజన్ జవహర్ కాలనీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా గత 15 రోజులుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికే కృషి చేస్తున్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం కేవలం సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. మొన్న కురిసిన అకాల వర్షాల సమయంలో కేటీఆర్, కేసీఆర్ వంటి నేతలు ప్రజలను పరామర్శించకపోవడం, బాధితులకు భరోసా ఇవ్వకపోవడం ప్రజలే గమనించారు. మొన్న అకాల వర్షాలకు ఇబ్బంది పడ్డ ప్రజలను కేటీఆర్, కేసీఆర్ వంటి నేతలు ఒక్కసారి కూడా పరామర్శించలేదు. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దుష్ప్రచారానికి మాత్రమే దిగుతున్నారు. మీరు ఎంత ప్రయత్నించినా మా అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారు," అని ధీమా వ్యక్తం చేశారు.



ఇప్పుడు మాత్రం 10 ఏళ్ల పాలనలో దోచుకున్న సొమ్ముతో ప్రజల మద్దతు పొందేందుకు దుష్ప్రచార యత్నాలు చేస్తున్నారు. కానీ మీరు ఎన్ని ఎత్తుగడలు వేసినా మా అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారు. ప్రజలందరూ కన్నతల్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలి. ఈ ఉప ఎన్నిక విజయం ప్రజాస్వామ్యానికి, దళిత బహుజన సమాజ ఆత్మగౌరవానికి నిదర్శనం అవుతుంది," అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత, గిరిజన, మైనారిటీ సంక్షేమానికి కట్టుబడి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా పునాదులు వేస్తోంది. దళితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. భవిష్యత్తులో మరింత న్యాయం జరుగుతుంది," అని అన్నారు. స్థానిక మహిళామణి వ్యాఖ్యలు గత పది సంవత్సరాలుగా మా బస్తీలో ఒక్క పని కూడా జరగలేదు. మా సమస్యలను ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇస్తున్నారు. మేము ఇక మోసపోము. ఈసారి కన్నతల్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తాము,అని బస్తీ వాసుల తరఫున తెలిపారు. అనంతరం స్థానిక బస్తి వాసులు తమ అభిమాన నాయకునితో ఫోటోలు సెల్ఫీలు దిగి శాలువాలతో సత్కరించి తన అభిమాని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ,దళిత సంఘాల నాయకులు, సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెడల్స్, ట్రోఫీని అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు

**కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన రాయగూడెం విద్యార్థులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా తమ ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శించాలని మండలంలోని రాయగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు అన్నారు. గత రెండు రోజుల క్రితం నేలకొండపల్లి కొత్త కొత్తూరులోని సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి పాఠశాల కబడ్డీ పోటీలలో రాయగూడెం పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కబడ్డీలో ప్రథమ బహుమతిని గెలుచుకున్న విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర్లు మెడల్స్ తో పాటు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక



కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారిలో మానసిక ఉల్లాసం, వికాసంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. తద్వారా విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో రాణించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. సామాజిక కార్యక్రమాలలో కూడా విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, సత్యనారాయణ, రాజు, నాగేశ్వరరావు, మాధవి లత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ జాగరూకత దినోత్సవంలో భాగంగా

**విద్యార్థులకు అవగాహన సదస్సు .**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, శిఖా గోయల్ , కమీషనర్ ఆఫ్ పోలీస్, వరంగల్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్, వరంగల్ డిప్యూటీ ఎస్పీ గిరి కుమార్ కలకోట సైబర్ క్రైం సిబ్బంది ఆధ్వర్యంలో ప్రొద్దున హన్మకొండ లోని పలు ప్రదేశాల యందు మార్నింగ్ వాకర్స్ కి, మధ్యాహ్నం సికేం కాలేజీ, ఎఫ్ ఎమ్ ఎమ్ సంస్థ, అసుంత భవన్, సుబేదారి యందు సాయంత్రం సీనియర్ సిటిజెన్స్ కి ఏకశిలా పార్క్, హన్మకొండలో పలు కార్యక్రమాలని నిర్వహించినారు. ఈ సంధర్భంగా సైబర్ క్రైం డి.ఎస్.పి గిరి కుమార్ కలకోట మాట్లాడుతూ నకిలీ పెట్టుబడులు ఐన స్టాక్స్, ట్రేడింగ్ పేరిట మోసాలు, డిజిటల్ అరెస్టు, లోన్ యాప్స్, సైబర్ కాల్స్, ఏపికే ఫైల్స్ పీఎం కిసాన్ యోజన, ఎస్బిఐ యోనో ఆర్టిఏ చలాన్ సోషల్ మీడియా ప్రకటనల సంబంధించి క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలతో డబ్బులు కట్ చేస్తున్న విధానాన్ని వివరించారు.




ఫోటోలు మార్ఫింగ్ చేసి నేరాలకి పాల్పడుతున్న తీరుపై కొరియర్ సంస్థ నుండి ఫోన్ కాల్స్ మొదలగు అంశాలతో జరిగే మోసలా విధానం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ సైబర్ నేరం బారిన పడితే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా సైబర్ క్రైం వెబ్ సైట్ నందు రిపోర్టు చేసే విధానం గురించి తెలియజేసారు. ప్రజలను మరింత చైతన్యవంతులను చేయుటకై సైబర్ జాగరూకత దినోత్సవంను విజయ వంతంగా నిర్వహించడమైనది.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఈ తనిఖీలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ జట్టులో ఎంపిక

**భద్రాచలానికి చెందిన పాండవుల గమన్ సత్య.**

నీలగిరి వార్త భద్రాచలం



ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి, రాష్ట్ర స్థాయి అండర్ 14 ఫుట్ బాల్ జట్టుకు భద్రాచలంకు చెందిన స్వర్గీయ పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు పాండవుల గమన్ సత్య ఎంపిక కాబడి, వికారాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరుపున పాల్గొని విశేష ప్రతిభా పాఠవాలు కనబరిచి విజయం సాధించి తృతీయ స్థానంలో నిలిచి భద్రాచలానికి గర్వకారణమయ్యాడు. గమన్ సత్య భద్రాచల వాసులకు సుపరిచితులయిన పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు.. పాండవుల మాధవరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు. ఈ క్రీడా పోటీల్లో జిల్లాలోని 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక శిబిరంలో క్రీడాకారుడు గమన్ సత్య అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి ఎంపిక కావడం విశేషం. 400 మంది క్రీడాకారులలో 18 మందిని ఫైనల్ జట్టుకు ఎంపిక చేశారు. ఈ 18 మంది జాబితాలో భద్రాచల ప్రాంతవాసులైన ఇద్దరిలో ఒకడు పాండవుల గమన్ ఎంపికవ్వడం విశేషం.

# ఆర్ఎస్ బ్రదర్స్ వస్త్రాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న

**స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని 27వ డివిజన్ పరిధిలోని స్టేషన్ రోడ్ లో గల సునీల్ కాంప్లెక్స్ ఆవరణలో ఆర్ఎస్ బ్రదర్స్ షో రూమ్ ను ప్రముఖ సినీనటి శ్రీ లీల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరంగల్ లో ప్రముఖ వస్త్ర ఆర్ఎస్ సంస్థ వారు వరంగల్లో షోరూం ను ప్రారంభించడం సంతోషకరమని ఈ షోరూం తమ డివిజన్ పరిధిలో నెలకొల్పడం తద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు లభించడం సంతోషంగా ఉందని అని అన్నారు.



# జూబ్లీహిల్స్ గడ్డ మీద బీసీ బిడ్డ నవీన్ యాదవ్ నే గెలిపించాలని

**ప్రచారం నిర్వహించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గత ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా సేవ చేస్తూనే ఉన్న నాయకుడు నవీన్ యాదవ్ అంటూ అటువంటి నేతను ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఈ దఫా భారీగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.గడపగడప ప్రచారం చేస్తూ.ప్రతి ఒక్కరికీ నవీన్ యాదవ్ గెలుపు ఆవశ్యకతను వివరిస్తున్న మంత్రి సురేఖ.



# హనుమకొండలో వందేమాతరం 150 సంవత్సరాల ప్రెస్ మీట్

**హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం హనుమకొండలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం 150 సంవత్సరాల కార్యక్రమానికి సంబంధించిన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 150 కేంద్రాల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు జరుగుతున్నాయి. తెలంగాణలో ఐదు కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరుగుతుండగా వాటిలో ఒకటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ. నేడు ఉదయం 10:00 గంటలకు కాళోజీ కళాక్షేత్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వందేమాతరం 150 సంవత్సరాల సందర్భంగా ర్యాలీ నిర్వహించబడుతుంది. అనంతరం అక్కడ సమష్టిగా వందేమాతరం జాతీయ గేయాన్ని పూర్తిగా ఆలపిస్తాం. ఇది మన జాతీయ గేయానికి గౌరవం తెలియజేసే మహత్తరమైన సందర్భం కావడంతో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరుతున్నాం అని అన్నారు. మాజీ జిల్లా అధ్యక్షులు రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ వందేమాతరం మన జాతీయ గేయం. దానిని సంపూర్ణంగా ఆలపించాలి. మైనార్టీ తృప్తి కోసం కాంగ్రెస్ పార్టీ దానిని కొంతవరకు మాత్రమే పాడేలా చేసింది. వందేమాతరం ప్రతి పదం, ప్రతి పాదం మన భూమాత గౌరవాన్ని, మన సంస్కృతిని, మన ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. వందేమాతరాన్ని రచించిన మహానుభావుడు బంకిమ్ చంద్ర చట్టర్జీ ని మనమందరం స్మరించాలి, ఆయనకు ఈ సందర్భంగా మన గౌరవాన్ని తెలియజేయాలి. ప్రతి భారతీయుడు వందేమాతరంపై గర్వపడాలి, దానిని గుండె నిండుగా పాడాలి అని పేర్కొన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి , పరకాల ఎమ్మెల్యేగా పోటీ చేసిన డాక్టర్ కాళీ ప్రసాద్ , మాజీ జిల్లా అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంద్ర మధు , జిల్లా కార్యదర్శి కూతూరు రాజు, రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా

**మోతి నగర్ లోని బ్రిగేడ్ సిటడెల్ అపార్ట్మెంట్ లో అపార్ట్మెంట్ వాసులతో కలిసి ప్రచారం నిర్వహించిన.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామ చందర్ రావు , జూబ్లీ హిల్స్ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం ఉదయం మోతి నగర్ లోని బ్రిగేడ్ సిటడెల్ అపార్ట్మెంట్ లో అపార్ట్మెంట్ వాసులతో, స్థానికులతో కలిసి సమావేశమై బీజేపీ పార్టీ కి ఓటు వెయ్యాలని అభ్యర్దించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అనంతరం అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామ చందర్ రావు తో పాటు బీజేపీ పార్టీ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణలి పాల్గొన్నారు.



# కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మండలం మరియు పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చెందిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు

**తుఫాన్ కు దెబ్బతిన్న పంటల అంచనాల్లో అధికారులు నిర్లక్ష్యం**

**దెబ్బతిన్న పంటలకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

నేలకొండపల్లి మండలంలో మొంథా తుఫానుకు దెబ్బతిన్న పంటలను సర్వే చేయడంలో అంచనా వేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని అనాసాగరం గ్రామంలో కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు సాగుచేసిన వరి పొలం గత వారం రోజుల క్రితం తుఫాను ప్రభావంతో నేలవాలి మొక్కలు రావడాన్ని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేసిన రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. తుఫాన్ ప్రభావంతో మండలంలోని అనేక గ్రామాలలో చేతికొచ్చే సమయంలో వరి పొలాలు నేలవాలి వారం రోజులు గడిచి మొక్కలు వస్తున్న అధికారులకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు తుఫాన్ తాకిడితో దెబ్బతిన్న పంటలను అధికారులు సర్వే చేసి పంట నష్టం అంచనాలు వేయాలని ప్రభుత్వం చెబుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేమని అడిగితే మన మండలంలో పంటలు ఎక్కడ దెబ్బతిన్నాయంటూ ఎదురు ప్రశ్నిస్తూ రైతుల పట్ల చులకన భావాన్ని ప్రదర్శిస్తున్నారని వాపోయారు. మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు తాను సాగుచేసిన 14 ఎకరాలలో సుమారు 5 ఎకరాలు నేలవాలి పూర్తిగా దెబ్బ తినడంతో పాటు మిగిలిన పొలం పాక్షికంగా దెబ్బతిన్న విషయం అధికారులకు ఎందుకు కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాలను సైతం అధికారులు లెక్కచేయకుండా రైతులను అవమానించేలా మాట్లాడడం సరైనది కాదన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించకుంటే రైతుల బాధలు, పొలాల పరిస్థితి ఎలా తెలుస్తుందన్నారు. మండలంలోని అనేక గ్రామాలలో తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయి రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి తుఫాను ప్రభావంతో నష్టపోయిన పొలాలను సర్వే చేసి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రైతులను సమీకరించి



తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు రైతుల పొలాలను సందర్శించిన వారిలో కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు, దండా శివ, సిరికొండ సూరయ్య, జిల్లపల్లి యుగంధర్, బండి జంగం తదితరులు పాల్గొన్నారు...

# మహిళా డెయిరీ ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలి

**త్వరలో నడికూడ, పరకాలలో బీఎంసీ ఏర్పాటు చేసి పాలు, పాల ఉత్పత్తుల విక్రయాలు.**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల అధికారులు, మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష హనుమకొండ పరకాల మహి ళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతుల ప్రక్రియ, నిర్వహణ, తదితర అంశాలపై డిఆర్డిఓ, సహకార, పశుసంవర్ధక శాఖల అధికారులతో పాటు మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతులు, రిజిస్ట్రేషన్, పశు సంపద, ప్రాథమిక సభ్యత్వాల నమోదు, డెయిరీ నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులు, డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ కి పూర్తిస్థాయి బైలాస్ ను అధికారులు త్వరగా రూపొందించాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడు తున్నట్లు పేర్కొన్నారు. మహిళా డెయిరీ కి గ్రామాల నుండి పాల సేకరణ మొదలు కొని బ్రాంచ్ మిల్క్ సెంటర్లకు, అక్కడి నుండి డెయిరీకి తరలింపు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఇప్పటికే సంఘాలలోని సభ్యులకు ములుకనూరు డెయిరీలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించినట్లు తెలిపారు. త్వరలోనే నడికూడ, పరకాల మండలాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్ లను ప్రారంభించి వాటి ద్వారా మహిళా డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను విక్రయించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో మండలంలో బీఎంసీలను ప్రారంభిస్తూ మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికతో సాగుతున్నట్లు



పేర్కొన్నారు. మధిర కంటే పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. పరకాల మహిళా డెయిరీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు దూరదృష్టితో, నిర్దిష్టమైన ప్రణాళికలతో ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మార్కెట్లో ఉన్న ఇతర డెయిరీల ఉత్పత్తులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్నాయనే అంశాలపై అధ్యయనం కూడా చేసినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై ఎస్సీ ఎస్టీ బీసీ పాడి రైతులకు గేదెలను ఇప్పించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 21 మంది ఆధార్ కార్డులు అందజేయాలని, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా అందజేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందన్నారు. డెయిరీ నిర్వహణను సొసైటీ లోని మహిళలే నిర్వహణ బాధ్యతలు చేపడితే బాగుంటుందని, డెయిరీ ఆపరేషన్స్ లో ప్రాసెసింగ్, క్వాలిటీ చెకింగ్, తదితర అంశాలను అనుభవం ఉన్న వారితో ప్రారంభించాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటు నేపథ్యంలో మూడు వేల యానిమల్స్ కావాల్సి ఉండగా, ఎక్కడ లభిస్తాయనే వివరాలతో కూడిన ప్రతిపాదనలు పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమకొండ డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఇతర అధికారులతో పాటు మహిళా డెయిరీ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఆందోళన

**రోడ్లు ఊడుస్తూ బిక్షాటన చేస్తూ ఎస్ఎఫ్ఐ నిరసన**

**విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 6:**

ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని పాత బస్టాండ్ కమలా మెడికల్ వద్ద రోడ్లు ఊడుస్తూ బిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు ఒకపక్క రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పూర్తిగా కళాశాలలు బంద్ చేసి నాలుగు రోజులు గడుస్తూ ఉన్న ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టుగా స్పందించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తుందని ఈ రాష్ట్రంలో ప్రవేట్ కళాశాలలో చదివే 15 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరంగా తయారయ్యాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎటువంటి చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు. రెండున్నర సంవత్సరాల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ మంత్రులు గానీ ఎమ్మెల్యేలు కానీ మీకు వచ్చే జీతభత్యాలు ఇతర అలవెన్సు తీసుకోకుండానే పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటువంటి విద్యార్థుల్ని విద్య దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ పథకాల పేరుతో కమిషన్లు వచ్చేటువంటి పనులే చేస్తుంది తప్ప విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని జూబ్లీహిల్స్ ఎన్నికల పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఈ రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు సైతం అదే నియోజకవర్గంలో ప్రచారానికి ఉపయోగించుకుంటూ వారి అధికార దాహాన్ని పదవులు కాపాడుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప విద్యార్థుల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఇవ్వాల్సినటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను పెద్ద సంఖ్యలో కూడగట్టి రేవంత్ రెడ్డి ఇంటిని సైతం మ ముట్టడించడానికి వెనకాడ బొమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు త్రినాథ్ రాజు ఉపాధ్యక్షులు లోకేష్. భరత్ సింధు సాత్విక త్రివేణి శ్రావ్య నందిని సింధుజ ధరణి త్రివేణి కావ్య తదితరులు పాల్గొన్నారు.




# కార్తీక పౌర్ణమి సహస్ర దీపాలంకరణ

**స్వామి వారికి ఊ జల్ సేవ వికాస తరంగిణి వారిచే విష్ణు పారాయణం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



గురువారం రోజున స్థానిక ద్వారకపేట శ్రీ ద్వారకా శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని సాయంత్రం నిండు పున్నమి వెన్నెల మధ్య ఆకాశ దీప హారతి ద్వాజ స్తంభం వద్ద ప్రారంభించిన ఆలయ అర్చక స్వామి ఆరుట్ల శ్రీధరాచార్యులు, మున్ముందు మహిళలు కార్తీక దీప వత్తులు వెలిగిచారు, ఇట్టి వేడుకల ఆనంతరం దేదీప్యామానంగా వికాస తరంగిణి వారి విష్ణు సహస్ర నామ పారాయణముతో సహస్ర దీపాలు మహిళలు వెలిగించినారు, శ్రీరంగంలోని వైకుంఠ శ్రీ రంగనాధ స్వామి, భూదేవి నీలాదేవి దర్శనం ఆకాటుకున్నాయి, ఉత్సవ మూర్తి స్వామి అమోఘంగా శ్రీ రంగనాధ స్వామి అవతారముతో దివ్యమైనా అలంకరణతో వైకుంఠ పురముగా ఊహ జనీతమైంది దైవాన్ని ఎంత సేపు ఆనందం కనువిందు చేశాయి, భక్తులు పూలు సమర్పించి లాలి పాటలు పాడారు. ఇట్టి వేడుకల్లో మహిళలు సౌభాగ్య లక్ష్మీ గా ఒకరినొకరు నుదిట కుంకుమ పెట్టుకొని ఆద్యంతం భక్తితో సుసంపన్నం ఐనది, 3 రోజులు వికాస తరంగిణి పారాయణము చేసినందులకు కార్యవర్గమునకు సభ్యులకు ఆర్చక స్వాములు ఆలయ మర్యాదలతో సత్కారం చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు రెండు కోట్ల 28 లక్షలు వెంటనే చెల్లించాలి, ఎమ్మెల్యే స్పందించాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. ఈనెల 7వ తేదీ హెచ్ఎం లతో జాయింట్ మీటింగ్ కు డీఈఓ అంగీకారం. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లిం చాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయాలి చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే మానవత దృక్పథంతోని విజయ్ వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సరస్వతి, ప్రమీల, పరశురాములు, దుర్గయ్య సత్తయ్య, వాణి, స్వప్న రె,డ్డి రజిత, షబ్బీర్, జావీద్ మరియు కార్మికులు పాల్గొన్నారు.



# 42 రిజర్వేషన్ల జాప్యంపై బీసీల ఆగ్రహం అంబేడ్కర్‌కు వినతిపత్రం

**?బీసీ పోరాటం ఏ వర్గానికీ వ్యతిరేకం కాదు 42% కోటా సాధనకే మా ఆరాటం?పాత రిజర్వేషన్లతో ఎన్నికలు వద్దు న్యాయ రాజకీయ పోరాటానికి బీసీ జేఏసీ పిలుపు! ?పోలాస నరేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరిన బీసీ నేతలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

42 శాతం రిజర్వేషన్ల అమల్లో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ రాజ్యాంగ నిర్మాత డా" బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీసీ నేతలు వినతిపత్రం సమర్పించారు. బీసీ పోరాటం ఏ వర్గాలకు వ్యతిరేకం కాదని, జనాభా దామాషాన బీసీ హక్కులు, ఆత్మగౌరవం వాటా కోటా సాధనకై చేస్తున్న పోరాటమని వారు స్పష్టం చేశారు. కోర్టుల తీర్పులు ఎలా ఉన్నా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగ బద్ధంగా న్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసిన జీవో 9 తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని బీసీ వ్యతిరేకులు కోర్టులను ఆశ్రయించగా హైకోర్టు జీవో 9 చెల్లదని, జీవో 9 తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్ మరియు ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదంటూ తీర్పు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా, పాత రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని, ఎన్నికలు జరుపుటకు తేదీలను ప్రకటించాలని కోర్టు ప్రభుత్వాన్ని కోరుతూ మళ్ళీ విచారణ ఈ నెల 24 కు వాయిదా వేయడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా బీసీ జేఏసీ నేతలు కాదారి రాములు, ఇల్లందుల వెంకటేష్ పిన్నింటి హన్మాండ్లు తదితరులు తెలియజేశారు. కోర్టుల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ చట్టబద్ధంగా రాజ్యాంగ బద్ధంగా శాస్త్రీయంగా పారదర్శకంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ, స్థానిక ఎన్నికలు జరపాలని, అంతవరకు ఎన్నికలు జరుపక కోర్టులతో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని పాత రిజర్వేషన్లతో పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపవద్దని ప్రభుత్వానికి బీసీ జేఏసీ నేతలు పొలాస నరేందర్ కడారి రాములు, ఇల్లందుల వెంకటేష్ పిన్నింటి హన్మాండ్లు తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వారి ప్రసంగాల్లో విజ్ఞప్తి చేశారు. బీసీలు చేస్తున్న ఈ పోరాటం ఏ వర్గాలకు వ్యతిరేకం కాదని జనాభా దామాషా ప్రకారం బీసీలకు మంత్రివర్గంలో ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి ఉద్యోగ ప్రమోషన్ల పరంగా రావాల్సిన కోటాకై, బీసీ సంక్షేమముకై రాష్ట్ర బడ్జెట్‌లో రావాల్సిన వాటాకై పలు హక్కుల సాధనకై ఆత్మగౌరవంకై చేస్తున్న పోరాటమని ఈ పోరాటానికి అన్ని వర్గాలవారు, అన్ని మతాలవారు, రాజకీయాలకు అతీతంగా నేతలు, అఖిలపక్ష పార్టీలు రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాలు కోర్టులు మద్దతు తెలపాలని బీసీ జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు కడార్ల రాములు, ఇల్లందుల వెంకటేష్ పిన్నింటి హన్మాండ్లు ఉయ్యాల భూమయ్య, చేను హెలపతి సిహెచ్ రామస్వామి గౌడ్, కనపర్తి సుధాకర్, మల్లారం దేవయ్య, మొగిలోజు సత్యం కుంభం రవీందర్ కత్రోజు జ్ఞానేశ్వర్ బుర్ర దశ గౌడ్ నాగరాజు, శ్రీరాముల నర్సయ్య ముద్రకొల లింబాద్రి, ముద్రకొలా గణేష్ మల్లారం జీ లక్ష్మి నారాయణ మోత్కుపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.





# బాధ్యతగా వ్యవహరిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

**ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి.మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలి.వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేసిన వేములవాడ అదనపు ఎస్పీ ఈ సందర్భంగా వేములవాడ అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనాలు నడపడం ఓవర్ లోడ్ రాంగ్ రూట్లో ప్రయాణించడం కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి. పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని మద్యం సేవించి సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు.ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు తిప్పపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగింది ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఎస్ఐ లు రామ్మోహన్ సముద్రాల రాజు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.







# శాంతి భద్రతల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

శాంతి భద్రతల పరిరక్షణలో స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు ప్రశంసనీయమని సుల్తాన్ బజార్ ఎస్.హెచ్.ఓ. నరసింహ అన్నారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, సమాజ సేవకులు రవియాదవ్ లో గురువారం ఇన్స్ పెక్టర్ నరసింహను కలిసి ఘనంగా సత్కరించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కృషి చేస్తున్న ఇన్స్ పెక్టర్ కు సమాజిక సేవా కార్యక్రమాల్లో బజరంగ్ సేన అండగా ఉంటుందని ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు తెలిపారు.



# ఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నేతలు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా రహ్మత్ నగర్, శ్రీరామ్ నగర్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, టీ.పీ.సీ.సీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ ప్రచారం నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయ కులతో కలిసి గడప గడపకు వెళ్లి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భగా తిరుపతి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ యువకుడు, స్థానికుడని తనను ప్రజలు ఆదరించి అవకాశం ఇస్తే గొప్ప మార్పు చూస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని అన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన చల్మెడ

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హింగే కుమార్ తండ్రిగారు లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి స్వగ్రామమైన ఆరెపల్లి గ్రామంలో గురువారం రోజున ద్వాదశ దినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై హింగే కుమార్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ సీనియర్ నాయకులు నీలం శేఖర్ నరాల దేవేందర్ భాస్కర్ రావు రాకేష్ నరేష్ పటేల్ కట్ట తిరుపతి ఆరేపల్లి గ్రామస్తులు ఇటిక్యాల సత్తయ్యసిలువేణి గోపాల్ దశరతం శేఖర్, ప్రభాకర్ లింగయ్య బాపురావు నాయకులు తదితరులు ఉన్నారు.





# గొర్ల కాపరికి ఆర్థిక సహాయ చెక్కును అందజేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన తిక్కల జగన్ కి సంబంచిన గొర్రె గతంలో విద్యుత్ షాక్ ప్రమాదం వలన మరణించడం జరిగింది సెస్ సంస్థ నుంచి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి నష్ట పరిహారంగా తిక్కల జగన్ కి 7000/- రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చెప్పాల శంకర్ నోముల లింగారెడ్డి సెస్ ఏఈ దివ్య అనీల్ పాల్గొనడం తదితరులు పాల్గొన్నడం జరిగింది.



# దేవాలయాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**- పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా, ఎల్లారెడ్డి నియోజకవర్గం, తాడ్వాయి మండలం లో శ్రీసిద్ధేశ్వర స్వామి వారి 34వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్తీక పౌర్ణమి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బుధవారం రోజున జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చిన్నమలై గోదావరి అంజి రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు డా పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలకు ప్రతిఒక్కరు కుటుంబం తో వచ్చి ఆ భగవంతుడు యొక్క ఆశీస్సులు అందుకొవలని ఆకాంక్షిస్తున్నాము.అలాగే స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యము, ఆనందము, శ్రేయస్సు కలగాలని కోరుకుంటున్నాము సుమారు పదివేల మందికి అన్న ప్రసాద వితరణ చేయడం సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్న రాజులు , జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు మండలాల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు,పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి నాయకత్వంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.









# శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు

**వేములవాడ పట్టణంలోని పట్టణ కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ లో ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాం ఏర్పాటు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని పట్టణ కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ లో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ డాక్టర్. ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఏజీఎం ఎం రాజు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజు సందర్భంగా దాదాపు 70 మందికి పైగా వివిధ బ్రాంచ్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. మా చైర్ పర్సన్ మేడం పుట్టిన రోజు సందర్భంగా అనాధ పిల్లలకు పండ్లు పలహారాలు అందించడం జరిగింది.శ్రీ చైతన్యకు మార్గదర్శక శక్తి భావితరాలకు వెలుగునిచ్చిన చైతన్య స్ఫూర్తి నాలుగు దశాబ్దాల శ్రీ చైతన్య ప్రస్థానంలో శ్రీ చైతన్ విద్యాసంస్థలు చైర్పర్సన్ డాక్టర్ లక్ష్మీబాయి అంకితభావం వెలకట్టలేనిది. డాక్టర్ బిఎస్ రావు సహధర్మాచార్యునిగా ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు విద్యారంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అవగాహన చేసుకుంటూ శ్రీ చైతన్య విద్యార్థులకు జాతీయ స్థాయి విజయాలను అందించడంలో కీలక భూమిక పోషిస్తు వస్తున్నారు. నిరాడంబరతకు విలువరూపం విద్యారంగంలో వెలసిన సరస్వతి ముద్దుబిడ్డ. అజయం, అసమాన్యం, శ్రీ చైతన్య విద్యా సామ్రాజ్యం అంకుర్పణ చేసి, పెంచి పోషించి మహావృక్షాలుగా మార్చినది మీ సారాధ్యం. మీ పుణ్య దంపతులకు ఉన్నత ఆశయంతో ప్రారంభమైన ఈ శ్రీ చైతన్య విద్యాసంస్థలు తరతరాల విద్యార్థులు ఆశలను తీర్చిదిద్దిన వేదిక శ్రీ చైతన్య విద్యా సంస్థలు. విద్యాలయమే విద్యాబోధనమే ధ్యేయంగా విద్యార్థుల ఆశయ సాధనమే మీ గమ్యంగా పిల్లలకు కలలను సహకారం చేసిన మీ మార్గదర్శనం లక్షలాదిమంది తల్లిదండ్రులు మీకు పేరే ఒక నమ్మకం. వేలాది మంది విద్యార్థులకు డాక్టర్లుగా ఇంజనీర్లుగా చేసి సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషించే విధంగా ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ప్రిన్సిపల్ సుదేశ్ కుమారి మాట్లాడుతూ తెలంగాణలో విద్యాసంస్థల స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఇస్తూ ప్రతి పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య




విద్యార్థుల నెంబర్ వన్ గా తీర్చిదిద్దారు అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజు సందర్భంగా వేములవాడ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో రక్తదాన శిబిరం ప్రారంభించారు. భవిష్యత్తులో కూడా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఐఐటీఎన్లుగా డాక్టర్లుగా లాయర్లుగా ఉన్నతాధికారుల తీర్చిదిద్దినటువంటి విద్యా సంస్థ మన శ్రీ చైతన్య విద్యాసంస్థలు. వారు తీసుకున్నటువంటి నిర్ణయాలు విద్యా రంగంలో పెనుమార్పులు తీసుకొచ్చింది. రోజురోజుకీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్థాయిలో ఉన్నప్పటికీ ఆ రకంగా విద్యార్థులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ భవిష్యత్ తరాలకు మనమే నాందిగా వ్యవహరించాలని తెలియజేశారు. మరొకసారి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి కి జన్మదిన శుభాకాంక్షలు. ఈ రక్తదాన కార్యక్రమం విజయవంతం చేసిన శ్రీ చైతన్య విద్యాసంస్థల పని చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ బ్రాంచ్ ప్రిన్సిపల్ సుదేశ్ కుమారి డీన్ అంజయ్య సి ఇంచార్జ్ అరుణ్ కుమార్, ప్రైమరీ ఇన్చార్జి రజిత, ప్రవళిక ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి హరీష యశస్విని, జోనల్ పిఈటి శ్రీకాంత్ సుధాకర్ మారుతి ఏవో సుదీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిఈటి లు, అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ఛిద్రమైన కాలు... కన్నీళ్లు మిగిల్చిన

**రోడ్డు ప్రమాదం! మినీ ట్యాంక్‌బండ్ వద్ద భయానక ఘటన**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఎదురెదురుగా వచ్చిన ఆటో, ద్విచక్ర వాహనం (బైక్) ఢీకొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద వివరాలుస్థానికుల కథనం ప్రకారం, ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన భయగోని భాస్కర్. ఆయన ద్విచక్ర వాహనం ( ఏపీ 25 సీ 9540) పై ఎల్లారెడ్డి నుండి స్వగ్రామానికి వెళ్తుండగా, నాగిరెడ్డిపేట్ మండలం జప్తి జాన్కంపల్లి గ్రామానికి చెందిన గణేష్ నడుపుతున్న ఆటో ( టీఎస్ 16 యూబీ 0035) ఎదురెదురుగా వచ్చి బలంగా ఢీకొన్నాయి.గాయపడిన భాస్కర్:ఈ ప్రమాదం తీవ్రతకు ద్విచక్ర వాహనం నడుపుతున్న భాస్కర్ కాలు విరిగింది. ప్రమాదాన్ని చూసిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన భాస్కర్‌ను ప్రాథమిక చికిత్స అనంతరం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ప్రమాదాన్ని కళ్లారా చూసిన వారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. “రోడ్లపై జాగ్రత్త తప్పితే జీవితం ప్రమాదంలో పడుతుంది” అంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.




# వాహనాలకు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలింపు

**వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రినీ రెడ్డి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తు ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగిందని ఎంవీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు భారీ వాహనాల్లో డస్ట్, గ్రావెల్ కంకర తరలించే సందర్భల్లో ప్రజలపై పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇచట సిఐ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి - ఎసిపి రవి కుమార్...

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ఆధునిక సాంకేతిక ప్రపంచంలో అప్రమత్తత ఉండాలని ఎస్.ఐ. రాజశేఖర్ అధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, పట్టణ సీఐ శశిధర్ రెడ్డి హాజరయ్యారు. మందమర్రి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు ఒక్కప్పుడు చదువుకునే సమయంలో చరవాణికి దూరంగా ఉండేవారు అని అన్నారు. ఇంటి దగ్గర సాయంత్రం చదువుకోవడం, రాసుకుంటున్న సమయంలో విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే చరవాణిలో వెతుకుతున్న రోజులు నేడు వచ్చాయి అని అన్నారు. చరవాణి ఉపయోగంలో మంచితో పాటు చెడు కూడా ఉన్నాయి అని గుర్తు చేశారు. నేటి సమాజంలో అధిక నేరాలు సైబర్ నేరాలే అని అపరిచితుల నుండి వచ్చే సందేశాలు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లో చెప్పవద్దు అని సీఐ శశిధర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఏ.సీ.పీ రవి కుమార్ మాట్లాడుతు ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు, యువతరం ఇంటర్నెట్ వాడకంలో అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. సైబర్ మోసగాళ్లు ఎలా టార్గెట్ చేస్తున్నారో ప్రొజక్టర్ ద్వారా వివరించారు. పార్ట్ టైమ్ జాబ్ స్కామ్, సులభంగా డబ్బు సంపాదించడం పై ఆశ చూపడం, మొదట చిన్న మొత్తాలను చెల్లించాలని కోరడం, చివరకు పెద్ద మొత్తంలో మోసం చేయడం. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ అంటే అపరిచితులు ప్రభుత్వ ఉద్యోగులు లేదా అధికారులు అంటూ ఫోన్ చేసి లీగల్ చిక్కులు లేదా అరెస్ట్ పేరుతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం జరిగిందని విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని గొప్ప లక్ష్యాలను పెట్టుకొని ముందుకు సాగాలని అన్నారు..






# 9వ తేదీన జూనియర్స్ చెస్ చాంపియన్షిప్ పోటీలు

**విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

9వ తేదీన కరీంనగర్ నగరంలో కోతి రాంపూర్ లోని అన్నమనేని గార్డెన్స్ యందు జూనియర్స్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ , సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందనీ , అండర్ 18, అండర్ 14 ,అండర్ 12, అండర్ 10 నాలుగు విభాగాలలో గెలుపొందిన విజేతలైన క్రీడాకారులకు ప్రథమ బహుమతి ట్యాబ్ , ద్వితీయ బహుమతి సైకిల్ , తృతీయ బహుమతి స్మార్ట్ వాచ్ లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన యంగెస్ట్ ప్లేయర్స్ కి స్కూల్ బ్యాగుఅందించడం జరుగుతుందనీ , టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో ఫార్చున్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులో 2%ఞ% ఈకో, ఈసీజీ, బీపీ, షుగర్ టెస్ట్ లను ఫ్రీగా టోర్నమెంట్కు విచ్చేసిన క్రీడాకారులకు ,వారి తల్లిదండ్రులకు ఉచితంగా టెస్టులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలకు 18 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులు అని తెలిపారు. ఔత్సాహిక చదరంగ క్రీడాకారులు 8 వ తేదీ శనివారంలోగా తమ ఎంట్రీ ఫీజు 499/- రూ,లు సెల్ నెంబర్ 7569229294 కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా చెల్లించి తమ ఎంట్రీని నమోదు చేసుకోగలరు. ఇతర వివరాలకు అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ 7569229294 లేదా 9030177607 నంబర్లో సంప్రదించగలరు.

# సత్య హరిశ్చంద్ర నాటక కళాకారులకు ఘన సన్మానం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం రాత్రి గూడెం గుట్ట సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన సత్య హరిచంద్ర నాటకం అందరిని ఆకట్టుకుంది. సత్య హరిచంద్ర నాటకం ప్రదర్శించిన కళాకారులను మంచిర్యాల జిల్లా తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో 22 మందిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు యానాపు ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు డా.జానపాటి శరత్ బాబు, సలహాదారులు గుండేటి యోగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండు జనార్ధన్, ఉపాధ్యక్షులు పొనగంటి దక్షిణా మూర్తిలు కళాకారుల ప్రతిభను కొనియాడారు. పదివేల ఉపన్యాసాలు ఇవ్వలేని ఒక సందేశాన్ని నాటకం అందిస్తుందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం ఉద్యమాలలో, సమైక్యతలో నాటకం కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వేలాది భక్తులు పాల్గొన్నారు.



# సచివాలయంలో ప్రత్యేక బేటి

**సుదర్శన్ రెడ్డికి ఎమ్మెల్యే మదన్మోహన్ అభినందనలు జల్లు**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి ని గురువారం సెక్రటేరియట్ లోని ఆయన కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకే అందజేస్తూ భవిష్యత్తు కార్యాచరణలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నాయకుల సుడిగాలి ప్రచారం:

## నవీన్ యాదవ్ గెలుపుతోనే అభివృద్ధి!

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్.**



ప్రముఖ నేతల బృందం సమక్షంలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం హోరుబీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు.జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ అగ్ర నాయకులు రంగంలోకి దిగి ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి మొహమ్మద్ అలీ షబ్బీర్ , బొరబండ కార్పొరేటర్ బాబ్ ఫాసియొద్దిన్ , కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావు, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొని నవీన్ యాదవ్‌కు మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధికి మార్గం సుగమంఈ సందర్భంగా నాయకులు ప్రజలను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం కేవలం ఒక ఉపఎన్నిక విజయం కాదని, అది జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల చిరకాల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని వారు స్పష్టం చేశారు.ప్రముఖ నాయకులు మాట్లాడుతూ: “తెలంగాణలో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కూడా అభివృద్ధి ఫలాలను అందుకోవాలంటే, మన అభ్యర్థి నవీన్ యాదవ్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. స్థానిక సమస్యల పరిష్కారంలో నవీన్ యాదవ్ గారికి ఉన్న నిబద్ధత, ఆయన నాయకత్వ లక్షణాలు జూబ్లీహిల్స్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తాయి,” అని పేర్కొన్నారు.నాయకులందరూ సమన్వయంతో కృషి చేసి, రాబోయే ఉపఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పట్ల తమ అభిమానాన్ని చాటుతూ, భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గారిని విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో నాయకుల ఉత్సాహం, ప్రజల నుండి లభించిన సానుకూల స్పందన కాంగ్రెస్ విజయం పట్ల ధీమాను పెంచింది.

# ఎల్లారెడ్డిలో ఉచిత కంటి పరీక్షల శిబిరం 64 మందికి సేవలు

### మోతి బిందు గుర్తించిన 8 మందికి ఉచిత ఆపరేషన్లు

### సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

జిల్లా అందత్వ నివారణ సంస్థ, బోధన్ బాన్సువాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సూపరింటెండెంట్ ఇట్టం రవీంద్ర మోహన్ పర్యవేక్షించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాగిన ఈ శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి 64 మంది రోగులు హాజరయ్యారు. కంటి వైద్య సహాయక అధికారి హరికిషన్ రావు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించగా, వారిలో 8 మందికి మోతి బిందు సమస్య గుర్తించినట్లు తెలిపారు. ఆ రోగులను శుక్రవారం బోధన్ లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రికి తరలించి ఉచిత మోతి బిందు శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. మిగిలిన రోగులకు కంటి అద్దాలు మరియు ఐ డ్రాప్స్ పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సులు మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు మానవత సంస్థ ద్వారా మొక్కలు నాటారు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు–కొవ్వూరు మండలం లో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ‘అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని నిరోధించే దినోత్సవం’ సందర్భంగా మానవత ప్రెసిడెంట్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ తల్లిదండ్రులు జుజ్జవరపు కొండన్న సీతారాములు, జుజ్జవరపు వీర వెంకట సత్యనారాయణమ్మ జ్ఞాపకార్థం గురువారం 18 కొబ్బరి మ్మొక్కలు చాగల్లు లో ఇందిరమ్మ కాలనీలో ఉన్న గవర్నమెంట్ ఎలిమెంట్రీ పాఠశాల ఆవరణలో, నాటారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పిల్లి శ్రీనివాసమూర్తి , విద్యాకమిటీ ఛైర్మన్ గువ్వల శ్రీనివాస్ విద్యార్థులు, పేరెంట్స్, పాల్గొన్నారు.




# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలి...

## వైసీపీ మండల అధ్యక్షుడు జి.భీమిరెడ్డి

**మంత్రాలయం, నవంబర్ 6 (నీలగిరి వార్త)**

మంత్రాలయం మండలం చెట్నేహళ్ళి గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమీరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ నిరుపేద ప్రజలకు విద్యా వైద్యం దూరం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అందువలన ప్రజలంతా ఏకమై కోటి సంతకాల సేకరణను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం 150వ వార్షికోత్సవం

### సందర్భంగా జిల్లాలో భారత జాతీయ గీతం

### “వందేమాతరం”సామూహిక గానం”

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



వందేమాతరం 150వ వార్షికోత్స వంసందర్భంగా జిల్లాలో భారత జాతీయ గీతం “వందేమాతరం” సామూహిక గానం నవంబర్ 7 శుక్రవారం ఉదయం 10 గంటలకు అన్ని కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో ఘనంగానిర్వహించాలి అనిఅదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గానం నవంబర్ 7 శుక్రవారం ఉదయం 10 గంటలకు భారత జాతీయ గీతం “వందేమాతరం” రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించిందని ఈ కార్యక్రమాన్ని లో ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఆన్నారు.ఈ సందర్భాన్ని రాష్ట్రవ్యాప్తంగా సముచితంగా స్మరించుకోవడానికి, నవంబర్ 7, 2025 ఉదయం 10:00 గంటలకు అన్ని కలెక్టరేట్ లో, ప్రభుత్వ కార్యాలయాలోఅన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ, ప్రైవేట్ లలో సామూహిక గానం ఆలపించాలని , ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ అదనపు కలెక్టర్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమం ద్వారా భారత జాతీయ గీతానికి గౌరవప్రదమైన నివాళి అర్పించడం, దేశభక్తి భావనను బలపరచడం లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొందన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మండలం ప్రకటిస్తే ఆందోళన

**జి మాడుగుల/చీడికాడ**

**నీలగిరి వార్త ప్రతినిధి**



ప్రజాభిప్రాయం లేకుండా మండలాలు ఏర్పాటు చేసే సహించేది లేదంటూ గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి. ఇటీవల కాలంలో పత్రికలలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పెదబయలు మండాలన్ని రెండు మండలాలుగా విభజిస్తూ గొమంగి మండల కేంద్రంగా ప్రతిపాదనలు చేస్తున్నట్లు పత్రికల్లో కథనాలు ప్రత్యర్థం అవుతున్నాయని, ఇది పూర్తిగా ప్రజాభిప్రాయానికి విరుద్ధంఅని తప్పుడు ప్రకటనలు మానుకోవాలనీ, ఒకవేళ మండలాలు విభజిస్తే పెదబయలు , జి మాడుగుల రెండు మండలాల సరిహద్దులో గల 10 పంచాయతీలకు కేంద్ర బిందువుగా అయినా మద్దిగరువుకు మండలము ఎర్పాటు చెయ్యాలని 10 పంచాయితీల తీర్మానం చెయ్యటం జరిగింది, ఈ తీర్మానాలు మండల రెవెన్యూ, డివిజన్ లెవెలోనే ఉండగా రెవెన్యూ శాఖ వాళ్ళు ఇది పూర్తిగా పరిశీలించకుండా ప్రభుత్వానికి నివేదిక ఎలా ఇస్తారని గిరిజన సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నాయి, మావోహిస్టు ప్రభావిత ప్రాంతంగా ముద్రిచబడి, అభివృద్ధి కీ దూరంగా ఉన్నా 10 పంచాయతీలకు అనుకూలమైన మద్దిగరువు మండలంగా ప్రకటించి అభివృద్ధి చెయ్యాలనీ ప్రజలా తీర్మానాలు చెయ్యటం జరిగింది, ఎటువంటి ప్రజాభిప్రాయం లేని గోమంగి నీ సబబు కాదు, సరైనటువంటి ప్రజాభిప్రాయం లేకుండా రెవెన్యూ శాఖ వాళ్ళు నివేదిక సమర్పిస్తే సహించేది లేదు భారీ ఎత్తున ఉద్యమిస్తాం, పంచాయితీల అభివృద్ధి కోసం చేస్తున్నా ఈ పోరాటంలో ఎవరైనా నాయకులు స్వాలాభం కోసం కొమ్ము కాస్తే ప్రజలు త్రివంగా ప్రతి గటిస్తారు, రాజకీయా మనుగడ లేకుండా చేస్తామని హెచ్చరిస్తున్నామనీ, నాయకులకు ఒకటి చెప్పదలుసుకున్నాము, ప్రజాభిప్రాయం మూలంగానే మండల ఏర్పాటు చెయ్యాలి తప్పా, రాజకీయ ప్రలోబలతో మీ సొంత ప్రయోజనాల కోసం ఉండకూడదు వ్యక్తి స్వలాభం కోసం కన్న ప్రజల సంక్షేమమే ముఖ్యమని గమనించాలి, మేము ఇచ్చిన తీర్మానాలు మరియు దరఖాస్తులను రాజకీయ నాయకుల కొమ్ము కాస్తూ పక్కదారి పట్టిస్తే సంబధిత అధికారులపై శాఖాపరమైన చర్యలకై ఉన్నత అధికారుల దృష్టికి పిర్యాదు చేస్తాము, ప్రజల నిర్ణయాలను అనుగుణంగానే మద్దిగరువు మండలం ఏర్పాటు చేసి మద్దిగరువు ప్రాంత అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# నేడు గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనున్న ఎమ్మెల్యే

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు : కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10:30 నుండి గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరవుతారని కొవ్వూరు నియోజకవర్గం లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు రూపంలో తెలియజేయాలని కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రకటన ద్వారా తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక డ్రైవ్ భిక్నూర్ గ్రామంలో పర్యటన.

### భిక్నూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఎంపీడీవో తాహెరా బేగం మరియు ఎంపీఓ అతినారపు ప్రకాష్ పర్యటించారు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఈ సందర్బంగా ఎంపీడీవో ఎంపీ ఓ ఇంకా స్థలం మార్కింగ్ చేయని లబ్ధిదారులను ప్రేరేపించి, వెంటనే మార్కింగ్ పూర్తి చేయాలని కోరారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇతర లబ్ధిదారులను కూడా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహెరా బేగం, ఎంపీఓ అతినారపు ప్రకాష్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏ , జీపీఓ , మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎంపీడీవో తహేరా బేగం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

మండల పరిధిలోని మీసాన్ పల్లి గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఎంపీడీఓ తహేరా బేగం మరియు ఎంపీఓ ప్రకాష్ పరిశీలించారు. గ్రామస్థులతో సమావేశమై ఇళ్ల నిర్మాణ స్థితిగతులపై సమగ్రంగా ఆరా తీశారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకొని సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తహేరా బేగం మాట్లాడుతూ ప్రతి అర్హులైన కుటుంబం కట్టుదిట్టమైన ఇండ్లలో నివసించాలనే ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోంది. అందువల్ల ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, వేగం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎంపీఓ ప్రకాష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని వేగవంతం చేసేందుకు గ్రామస్థులు, అధికారులు కలిసికట్టుగా పని చేయాలి. నిధుల వినియోగం సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగుతుంది అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దక్షిణ భారత సైన్స్ నాటిక పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

దక్షిణ భారత సైన్స్ నాటక పోటీల్లో భాగంగా ఈనెల 07 లోరాష్ట్ర స్థాయిలో ప్రదర్శన ఇవ్వడానికి అనకాపల్లి జిల్లా నుంచి ప్రథమ స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ మంచాల చీడికాడ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట లక్ష్మీ తెలిపారు.రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను బెంగళూరులో జరగబోయే దక్షిణ భారతదేశ సైన్స్ నాటక పోటీలకు ఎంపిక చేస్తారు.విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికతపై ఆసక్తి మక్కువ పెంచడానికి ఇలాంటి కాంపిటీషన్లు దోహదపడతాయని ఆమె తెలిపారు. అంతేకాకుండా మండల స్థాయి చెకుముకి పోటీల్లో ప్రతిభ కనబరిచి, ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా,ఎంపికైన విద్యార్థులకు అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు, డిఎస్ఓ కాళిదాసు , పాఠశాల కమిటీ చైర్మన్ నారాయణ మూర్తి, వైస్ ఛైర్మన్ మంగ,సభ్యులు సిబ్బంది అభినందనలు తెలిపారు.




# గుల్లేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**కేకోటపాడు/చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో కె . కోటపాడు మండలం గుల్లేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో చౌడవాడ పీ.హెచ్. సి వైద్యాధికారి డాక్టర్ బి రామ్ చైతన్య పాల్గొని 98 మందికి వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు 42 చెయ్యిడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్ .ఐ.వి. సుఖ వ్యాధులు, టీబీ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి స్థితి తెలుసుకొనుటకు రక్త పరీక్షలు చేసుకోవాల్సిందిగా తెలియజేయండ%శీ% జరిగింది. వైద్యాధికారి రామ్ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు పైన గ్రామస్తులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం .ఎల్. హెచ్. పి. జి . పావని ఏ.ఎన్.ఎం కె . నాగమణి ఆశ బి . పడితల్లిమ్మ.పడితల్లిమ్మ . అంగన్వాడీ వర్కర్. బి . నాగమణి కార్యకర్తలు క్లస్టర్ లింక్ వర్కర్స్ పి ఉద్దిప, పీ సూర్యానూకమ్మ పాల్గొన్నారు.




# హౌసింగ్ బకాయి ధర్నా జయప్రదం చేయాలి

### ఆదివాసీ గిరిజన సంఘం

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచింగిపుట్టు మండలం బాబూశాల పంచాయతీ బల్లుగూడ, మొండిగుమ్మ గ్రామాల్లో ఆదివాసీ గిరిజన సంఘం బృందం పర్యటన ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం ఎం శ్రీను కె నర్సయ్య, లక్ష్మిపురం సర్పంచ్ కె త్రినాద్ లు మాట్లాడుతూ పీఎం జన్మన్ గ్రామీణ హౌసింగ్ లబ్ధిదారులు బకాయిలు మరియు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలని, జనరల్ హౌసింగ్ కూడా వెంటనే విడుదల చేయాలని రెండు నెలలు పాటు పీఎం జన్మన్ హౌసింగ్ బిల్లులు జమ కాకపోవడంతో ఉన్న ఇల్లు ను తీసేసి షెడ్ లు వేసి అప్పులు పాలయి లబ్ధిదారులు ఇబ్బందికి ఎదుర్కొంటున్నారు, అందుకు వెంటనే హౌసింగ్ బకాయి లను చెల్లించాలని, పీఎం జన్మన్ నుండి రోడ్లు మంచి నీరు కరెంట్ సౌకర్యం కాల్పించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఆర్ దేవన్న హౌసింగ్ లబ్ధిదారులు గ్రామస్తులు కె చిరంజీవి, కామేశ్వరరావు, జి నరేష్,బాలన్న పాల్గొన్నారు.



# వాడవాడలా బెల్ట్ షాపులు నిద్రమత్తులో ఎక్సైజ్ అధికారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లాలోని చోడవరం మండల పరిసర గ్రామాల్లో వాడవాడలా మద్యం బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. కూటమి నాయకులు, ఎక్సైజ్ అధికారుల అండ దండలతో మద్యం గొలుసు దుకాణాలు జోరు ఎక్కువైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్ లో లేకుండా చేస్తామని కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామాల్లో వాడవాడల్లో పుట్టగొడుగుల్లా మద్యం బెల్ట్ షాపులు వెలిశాయి. మద్యం షాపులకు సమయ పాలన ఉన్నప్పటికీ బెల్ట్ షాపులకు సమయ పాలన లేకపోవడంతో బెల్ట్ షాపుల వద్ద మందుబాబులు మద్యం సేవించి విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. ఒక్కో మద్యం సీసాపై 50 రూపాయలు అదనంగా వేసి బెల్ట్ షాపులు విక్రయాలు చేస్తున్నప్పటికీ అధికారులు కానీ పోలీసులు సైతం స్పందించకపోవడం విచారకరం. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు జోరుగా విక్రయిస్తున్న విషయం కూటమి నాయకులకు సచివాలయ సిబ్బందికి తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడంతో వీరి ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని ఆరోపణలు లేకపోలేదు. పాత్రికేయులు ఎవరైనా ఎక్సైజ్ సిబ్బందికి ఫోన్ చేస్తే దాడులు చేస్తున్నారే కానీ వారికి తెలిసినప్పటికీ స్పందించడం లేదని విమర్శలు లేకపోలేదు. కొన్నిచోట్ల ఎక్స్ఛేంజ్ అధికారులు బెల్ట్ షాపులపై పదేపదే సార్లు దాడులు చేస్తున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారు. మేము గ్రామ పెద్దల సమక్షంలో బెల్ట్ షాప్ ఒకటికి సుమారు మూడు లక్షల నుండి ఆరు లక్షల వరకు పాటల పాడు కున్నామనీ, ఇది కూడా గ్రామ సర్పంచి వార్డ్ నెంబర్ల, గ్రామ పెద్దలు సమక్షంలో కూటమి నాయకులు సమక్షంలో పాటలు పాడుకుని నిర్వహిస్తున్నప్పటికీ తమపై దాడులు చేస్తున్నారని కొంతమంది ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. లక్షలాది రూపాయలు గ్రామానికి కట్టుబడి కట్టి విక్రయాలు చేస్తుంటే ఎక్సైజ్ వారు దాడులు చేయడం



భాగం కాదని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ ఈ గ్రామానికి ఆదాయం వస్తుందని కూటమి నేతలు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు బెల్ట్ షాప్ లో ఏర్పాటు చేయించారని నిర్వాహకులు చెబుతున్నారు. రాత్రి పది తర్వాత వైన్ షాప్ పక్కనే తెల్లవారులు అమ్ముతూ ఉంటారు. ఆ షాపులు అధికారులు కనిపించవా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన షాపులను పట్టించుకోకుండా గ్రామాల్లో లక్షలాది రూపాయలు చెల్లించి వేలంపాట ద్వారా బెల్ట్ షాపులు దక్కించుకొని నిర్వహిస్తుంటే తమపై పడని వారు ఫిర్యాదు చేస్తే దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని బెల్ట్ షాపు నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి దాడులు చేస్తే అన్ని షాపులపై దాడులు చేయలే కానీ తమకు అనుకూలంగా ఉన్న షాపులను విడిచిపెట్టి గ్రామాల్లో ఉన్న షాపులపై పడడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# తూకాల్లో తేడాలు వస్తే ఉపేక్షించేది లేదు

## తహసిల్దార్ త్రివేణి.

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

రేషన్ లబ్ధిదారులకు సరఫరా జరుగుతున్న నిత్య అవసర సరుకుల పంపిణీల్లో తూకాల్లో తేడాలు జరుగుతున్నట్లు లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు వస్తే అటువంటి వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని డుంబ్రిగుడ మండల తాసిల్దార్ త్రివేణి అన్నారు. గురువారం మండలంలోని కోర్ర పంచాయితీ పెదపాడు, కొర్ర గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల్లో గల డిఆర్ డిపోలను సమీక్షించి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే నిత్యవసర సరుకులను విక్రయించాలని ఆయా గ్రామాల్లో గల డి ఆర్ డిపోల నిర్వహకులకు చెప్పారు. అలాగే నాణ్యమైన సరుకులను రేషన్ లబ్ధిదారులకు విక్రయాలు సాగించడంతోపాటు తూకల్లో ఎటువంటి మోసాలు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా డి ఆర్ డిపోల నిర్వాహక డీలర్లు ఎవరైనా లబ్ధిదారులతో అగర్వంగా దురుసుగా ప్రవర్తించిన క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని ఈ విషయంపై లబ్ధిదారులు దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రతి నెలలోని 15 తారీకు లోగా నిత్యావసర సరుకులు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందే విధంగా చూడాలని ఆయా డిఆర్ డిపోల నిర్వహకులకు తాసిల్దార్ త్రివేణి ఆదేశించారు. అనంతరం ఆయా డిఆర్ డిపోల్లోని డీలర్ల రికార్డులను పరిశీలించారు. తనిఖీల కార్యక్రమాల్లో తాసిల్దార్ వెంట ఆర్ ఐ బిపిఎం రాజు, వీఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణాన్ని నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ...

**ఎమ్మిగనూరు, నవంబర్ 6 (నీలగిరి వార్త)**

ఎమ్మిగనూరు:కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట గ్రామంలోని తమ స్వగృహంలో వారి ఇరువురి సంతకాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ చేయడంలో ప్రభుత్వం అన్యాయం చేస్తోందనీ,నిరుపేద, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలనే సంకల్పంతో ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నాం. ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వారు ప్రజలకు తెలియజేశారు. అలాగేఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయత్నాలను వెనక్కి తగ్గించేందుకు ప్రజలు, యువత ముందుకు రావాలనీ ప్రతి సంతకం ప్రజా సంకల్పానికి నిదర్శనమని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం...

## అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి...

**ఎమ్మిగనూరు, నవంబర్ 6 (నీలగిరి వార్త)**

ఎమ్మిగనూరు:ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కుర్ని కల్యాణ మండపంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఆయా వార్డులకు సంబంధించిన ప్రజలతో అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వంలో మంచి ప్రభుత్వం అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, పట్టణ కమిటీ సభ్యులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇంచార్జిలు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సిబ్బంది అందరికీ కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

## డీఎస్పీ శ్రావణి.

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

పోలీస్ యూనిఫామ్ వేసుకున్న సిబ్బంది అందరికీ కంప్యూటర్ పరిజ్ఞానం తప్పక ఉండాలని అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి సూచించారు. వార్షిక తనిఖీలో బాగంగా చీడికాడ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించి , కేసుల వివరాలను, రికార్డులను పరిశిలించారు. పోలీస్ స్టేషన్ పని తీరు సక్రమంగానే ఉందని ఎస్ ఐ, సిబ్బందిని అభినందించారు, పెండింగి లో యున్న కేసులు త్వరగా పూర్తి చేయమని ఎస్ ఐకి సూచించారు. గంజాయి రవాణా , గంజాయి నిందితుల కదలిక పై సమాచారం తెలుసు కొని గంజాయి కేసులు నమోదు చేయాలని, అలవాటు పడిన గంజాయి నేరస్తులను గుర్తించి వారి పై పి ఐ టి , ఎన్ డి పి ఎస్ కేసులను నమోదు చేయాలనీ సూచించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకోన్నారు. మండలంలో యున్న మహిళా పోలీస్ లతో మాట్లాడి మహిళా ,మైనర్ బాలికల పట్ల జరుగు తున్న చట్ట వ్యతిరేక చర్యలపై గ్రామాలలో అవగాహన కల్పించమని ,శక్తీ యాప్స్ అదికంగా డౌన్ లోడ్ చేసి శక్తీ వారియర్స్ గ్రూప్స్ ఏర్పాటు చేయమని సూచించారు, ఈ కార్యక్రమంలో కె. కోటపాడు సి ఐ పి.పైడిపు నాయుడు, చీడికాడ ఎస్ఐబి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.



# సిందిపుట్టు లో వైసీపీ కోటి సంతకాల సేకరణ

**ముంచింగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ గురువారం జగన్మోహన్ రెడ్డి, అరుకు నియోజకవర్గ శాసన సభ్యులు రేగం మత్యలింగం ఆదేశాలు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు కరణకు నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముంచంగిపుట్ మండలం జర్జుల పంచాయితీలో ఉపసర్పంచ్ కోడా. సాధురం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సర్పంచ్ ,మండల అధ్యక్షులు పాంగి. పద్మారావు(రెడ్డీ) వైఎస్ఆర్సిపి పంచాయతీ కన్వీనర్ కొర్రా. లోకినాథ్, బూత్ కమిటీ అధ్యక్షులు పాంగి. చందర్ రావు, పాంగి. పాల్సు, యూత్ వింగ్ కోడా. మోహన్దాస్, వంతలా. బన్నీ,గొల్లోరి. బిష్ నాథ్, కొర్రా. వెంకట్, కొర్రా. గాసిరామ్, వైస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బరడ పంచాయతీ సొలగంపుట్ లోవైఎస్ఆర్సీపీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు టీమ్ పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకం చేస్తే ప్రజలకు తీవ్ర నష్టం అని ఆగ్రామా ప్రజాల అభిప్రాయాలు అడిగి తెలుసుకొని సంతకాల సేకరణచేసారు . ఈ సందర్భంగా గ్రామస్తులుతో వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే ప్రతిదీ డబ్బుతో ముడిపడుతుంది కావున ప్రభుత్వం అదీనంలో ఉంటే మాలాంటి పెద ప్రజలకు ఉచితంగా వైద్యము అందుతుంది అని గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్యదర్శి సిరగం. గురుమూర్తి యువ నాయకులు సొలగం. బాలరాజు, శుక్రి. లైకొన్ కార్యకర్తలు అభిమానులు అధికంగా మహిళలు పాల్గొన్నారు పాల్గొన్నారు.



# మట్కా, గ్యాంబ్లింగ్ ఇతర అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు...

## - ఎస్సై విజయ్ కుమార్

**మంత్రాలయం, నవంబర్ 6 (నీలగిరి వార్త)**




మంత్రాలయం:మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గలగ్రామాలలో ఎవరైనా మట్కా, రాసిన లేదా ఆడినా అలాంటి వారిపై చట్ట పరంగా కఠినమైన చర్యలు తీసుకోబడును. అలాగే ఎవరైనా మట్కానే కాకుండా గ్యాంబ్లింగ్ ఇతర అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే వారి పైన కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును. అంతేకాకుండా అలా ంటి వారిపై పిడి యాక్ట్ పెట్టడమే కాకు ండా జిల్లా బహిష్కరణకు సంబంధించి, జిల్లా వున్నత ఆధికారులకు రిపోర్ట్ పంపడం జరుగుతుందని, గ్రామాలలో మట్కా, గ్యాంబ్లింగ్, గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలు తెలిస్తే పోలీసు వారికి తెలియజేయాలని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మాధవరం ఎస్సై విజయ్ కుమార్ తెలియజేశారు.

# రెండు బైకులు ఢీ విద్యార్థులకు గాయాలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి : తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం కాలేజీ సెంటర్ వద్ద బస్ కోసం ఎదురుచూస్తున్న స్కూల్ విద్యార్థులను అతి వేగంగా వచ్చిన మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొని అదుపు తప్పి విద్యార్థులపై దూసుకు వెళ్లిన బైక్. ఈ అనుకోని సంఘటనకు స్థానికులు భయాందోళనకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రి కి తరలింపు పలు విద్యార్థులకు కాళ్లు విరిగినట్లు సమాచారం. బైక్ నడిపే కుర్ర కారులకు కళ్లెం వెయ్యాలని అసలు డ్రైవింగ్ లైసెన్స్ ఉందా లేదా అనే కోణంలో విచారణ చేపట్టాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

